TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

శనివారం, అక్టోబర్ 17, 2026 | సంపుటి - 21 | సంచిక 07 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుని రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దేశంలో దాదాగిరి చేస్తున్నారా అని ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ అనడం సరికాదన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో గెలవాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. 2లో

వైసీపీ అరాచకాలపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు ఆగ్రహం

విజయవాడ, అక్టోబర్ 16: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పుంగనూరు, రాయచోటి, తిరుపతిలో కూటమి నాయకులపై వైసీపీ నేతలు దాడులకు దిగడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో హింసాత్మక రాజకీయాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తొలి రోజు నామినేషన్ ఘట్టంపై వైసీపీ ప్రజాస్వామ్యాన్ని కుళ్ళబొడిచిందని మాధవ్ మండిపడ్డారు. శుక్రవారం పీవీఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడుతూ..' వైసీపీ అరాచకాలకు ప్రజలు బుద్ధి చెబుతారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, రాష్ట్రంలో కూటమి సమన్వయంతో అభివృద్ధి 2లో

నామినేషన్ల వేళ వైసీపీ దౌర్జన్యాలపై మంత్రి టీజీ భరత్ ఆగ్రహం

కర్నూలు, అక్టోబర్ 16: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పుంగనూరు, రాయచోటి, తిరుపతిలో టీడీపీ నాయకులపై వైసీపీ నేతలు దాడులకు దిగడంపై మంత్రి టీజీ భరత్ మండిపడ్డారు. ఈరోజు(శు క్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ల సమయంలో వైసీపీ రౌడీయిజానికి పాల్పడుతోందని ఆరోపించారు. పదవుల్లో లేకపోయినా వైసీపీ నేతల తీరు మారలేదని.. ఇప్పటికీ అదే దౌర్జన్యకర వైఖరంటూ విమర్శిం చారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు నామినేషన్ల సమయంలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే మాటలు, గొడవలు సృష్టించడం వైసీపీ నేతల రాజకీయ శైలిగా మారిందన్నారు. వైసీపీ నేతల వ్యవహారశైలిపై ఎన్నికల సంఘం సీరియస్‌గా స్పందించాలని మంత్రి కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఈసీ పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. తరువాయి 2లో

'సర్'తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : నగరంలోని గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు రావాలని సూచించారు. ఓటు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని.. ఎస్ఐఆర్ ద్వారా జరుగుతున్నాయని తాము ఆరోపిస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు పార్టీ నాయకులు.. కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు 2లో

దేశాన్ని అస్థిరపరిచేందుకు, ప్రభుత్వాన్ని కూల్చేందుకే ఆందోళనలు

ఇండియా బ్లాక్‌పై రాజ్‌నాథ్ సింగ్ ఆరోపణ

న్యూఢిల్లీ : దేశాన్ని బంగ్లాదేశ్‌లాగా తగులబెట్టేందుకు, ప్రభుత్వాన్ని పడగొట్టేందుకే ఇండియా బ్లాక్ కూటమి ఆందోళన చేస్తోందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. యూపీలోని లక్నోలో జరిగిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై మండిపడ్డారు. సర్ రద్దు చేయాలంటూ, సీఈసీ రాజీనామా చేయాలంటూ ఇండియా బ్లాక్ పార్టీలు ఇటీవల ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపైనే రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. "ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీసి, దేశాన్ని తగులబెట్టేలా ఇండియా బ్లాక్ ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. బంగ్లాదేశ్‌ను ఆదర్శంగా తీసుకున్న ప్రతిపక్షాలు అక్కడిలాగా ఇండియాలో కూడా ప్రభుత్వాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఇది వాళ్లు ప్రెస్ మీట్లలో బహిరంగంగానే చెబుతున్నారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇందుకోసం దేశ యువతను పావులుగా వాడుకుంటోంది. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతను దెబ్బతీసేందుకు, దేశ అభివృద్ధి పథాన్ని అడ్డుకునేందుకు ప్రజాస్వామ్యం ఎవరికీ అనుమతి ఇవ్వదు అనే విషయాన్ని రాహుల్ గాంధీ, ఆయన మద్దతుదారులు గుర్తించాలి. ఈ అంశంలో సుప్రీంకోర్టు ప్రస్తావించిన అంశాల్ని గుర్తించాలి. శాంతి భద్రతల్ని కాపాడాలంటే చట్టాన్ని గౌరవించాలి. తరువాయి 2లో

సింగరేణి కార్మికులు చనిపోతే పట్టించుకోని కేసీఆర్

మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల : సింగరేణి సంస్థపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య వాడివేడిగా మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విరుచుకుపడ్డారు. శుక్రవారం జగిత్యాలలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికులు చనిపోతే కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. మీ ప్రభుత్వ హయాంలో ఒక్క సింగరేణి గనిని అయినా పరిశీలించారా? అంటూ ఆ పార్టీ తరువాయి 2లో

పాత ప్రభుత్వాన్ని తిడుతూ కాలం గడుపుతారా?

రాష్ట్ర రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: అవినీతి, కుటుంబ దోపిడీ తప్ప సిఎం రేవంత్ రెడ్డికి మరో ఆలోచన లేదని రాష్ట్ర రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పాత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ 30 నెలలుగా కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంపై 10 నెలల ముందే హెచ్చరికలు వచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు పంటలు వేయవద్దంటూ రైతులకు సిఎం సూచించడం ఏమిటి? అని కవిత ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకాన్ని పూర్తిస్థాయిలో తరువాయి 2లో

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తుమ్మల భేటీ

తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రానికి కీలక వినతులు

హైదరాబాద్, అక్టోబర్ 16: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తెలంగాణ వ్యవసాయ, చేనేత, సహకార మంత్రిత్వ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో ఈ కింది అంశాలపై కేంద్రానికి వినతి పత్రం సమర్పించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు మహానది బొగ్గును కేటాయించడం, రాష్ట్రానికి నిరంతర యూరియా సరఫరా చేయడం, ఆర్ఎఫ్‌సీఎల్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. 2లో

ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం

తెలంగాణ సీఈవో

హైదరాబాద్, అక్టోబర్ 16: తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు. 2లో

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?

దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరులకు ప్రజలు ఎప్పుడూ ఓటు వేయరని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'సర్'తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు. ఇదే సమయంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌ను రాజకీయాల్లోకి లాగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ యువత హృదయాల్లో ధోవల్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన పేరు చెబితేనే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతాయని ఆయన తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం గొప్ప వ్యక్తులను వివాదాల్లోకి లాగడం కాంగ్రెస్ పార్టీకి తగదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హితవు పలికారు.

ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం

బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో తుమ్మల భేటీ

సత్తుపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని, భద్రాద్రి కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటును వేగవంతం చేయాలని తుమ్మల కేంద్రానికి విన్నవించారు. దానితోపాటు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరినట్లు తెలుస్తోంది. సత్తుపల్లి--కొవ్వూరు రైల్వే లైన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెనుబల్లి--కొండపల్లి, పాండురంగాపురం--మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి వినతి పత్రం సమర్పించారు.

నామినేషన్ల వేళ వైసీపీ దౌర్జన్యాలపై మంత్రి టీజీ భరత్ ఆగ్రహం

ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి భారీ మద్దతు ఇచ్చారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపణలు గుప్పించారు. ప్రజలు వైసీపీ నేతల వ్యవహారశైలిని గమనించి, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

లిక్కర్ గ్యాంగ్‌కు నిద్ర లేకుండా చేస్తున్న రజత్ భార్గవ

హైదరాబాద్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ కుంభకోణం కేసులోగ్భ్రాంతికర నిజాలు బయటపడ్డాయి. అప్పట్లో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టు ముందు సెక్షన్ 164 కింద న్యాయమూర్తికి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో సమర్పించిన ఆధారాలు ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టును రట్టు చేశాయి. లిక్కర్ దందా మొత్తం నాటి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే పకడ్బందీ కుట్ర ప్రకారం సాగిందని ఆయన వెల్లడించిన నిజాలు పాత పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.2022 ఏప్రిల్‌లోనే మద్యం సరఫరా, బ్రాండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలను ఆయన గుర్తించారు. పాపులర్ బ్రాండ్లను తొక్కేసి, డిమాండ్ లేని నకిలీ, లోకల్ బ్రాండ్లకు అడ్డగోలుగా ఇండెంట్లు పెట్టడంపై నాటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డికి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌కు ఆయన మెమోలు జారీ చేశారు. అయితే, ఆ మెమోలను వెనక్కి తీసుకోవాలని, సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోటరీలోని ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిలు ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. రజత్ భార్గవ ఆధారాలతో సహా వీటిని దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు.ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినందుకు రజత్ భార్గవ రెక్కలు విరిచేసేలా సీఎంవో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎక్సైజ్ స్పెషల్ సీఎస్ పరిధిలో ఉండే ఆర్డర్ ఫర్ సేల్ అధికారాలను ఆయన నుంచి రాత్రికి రాత్రే లాక్కొని, తమకు అనుకూలంగా పనిచేసే కిందిస్థాయి అధికారులకు కట్టబెట్టారు. ప్రసిద్ధ బ్రాండ్ల ఇండెంట్లను మ్యాన్యువల్ విధానంలో మార్చేసి, కమిషన్లు చెల్లించే మద్యం కంపెనీలకే ఆర్డర్లు వెళ్లేలా మాయాజాలం చేశారు. ఈ దందాను సీఎం సమీక్షల్లో రజత్ భార్గవ లేవనెత్తినా, ధనుంజయ్‌రెడ్డి ఆ అంశాలను మినిట్స్‌లో చేర్చకుండా తొక్కిపెట్టేవారని, జగన్ కోటరీ ఆదేశాల మేరకు బెంబేలెత్తించడంతో తాను ఒంటరిగా పోరాడలేక మౌనం వహించాల్సి వచ్చిందని ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారు.మరోగ్భ్రాంతికర విషయం ఏమిటంటే? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు 2019 నుంచి 2024 వరకు జరిగిన నాఈూ ఆర్డర్ల డేటాను, ప్రభుత్వ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్‌ను పాత తేదీలతో సంతకాలు చేసి డేటాను ట్యాంపర్ చేయమని సీఎంవో నుంచి ఒత్తిడి తెచ్చారని, ఆయన అంగీకరించకపోవడంతో రజత్ భార్గవపై కూడా ఒత్తిడి పెంచారని తెలుస్తోంది. అయితే, తాము ఈ అక్రమాలకు సహకరించలేదని, దానికి సంబంధించిన రికార్డుల పరంపర ఇప్పటికీ సెక్రటేరియట్ ఫైళ్లలో భద్రంగా ఉందంటూ దానికి సంబంధించిన సాక్ష్యాలను కూడా ఆయన ఈడీ దర్యాప్తు అధికారుల ముందుంచారు.ప్రస్తుతం రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ, సిట్ విచారణను మరింత వేగవంతం చేశాయి. సీఎంవో స్థాయి నుంచి సాగిన రూ. 3,500 కోట్ల కిక్‌బ్యాక్స్, మనీలాండరింగ్ నెట్‌వర్క్ గుట్టు వీడటంతో నాటి ప్రభుత్వ పెద్దలకు అరెస్టు భయం పట్టుకుంది. ప్రజాధనాన్ని దోచుకుని, జనం ప్రాణాలతో చెలగాటమాడిన లిక్కర్ ముఠా అసలు ముసుగులు త్వరలోనే పూర్తిగా తొలగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

ఎన్‌హెచ్ 65 ఆరు లైన్ల విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్.

హైదరాబాద్ : హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్?65) విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏపీ, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, సరుకు రవాణా వాహనాలకు ఈ జాతీయ రహదారి అత్యంత కీలకం. అయితే, ఈ రహదారిపై రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పండుగుల సమయాల్లో హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి చౌటుప్పల్, నల్గొండ, సూర్యాపేట మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే మార్గంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అంతేకాక ఈ రహదారిపై వాహనాల రాకపోకల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రమాదాలుసైతం చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి లభించింది. అయితే, రహదారి విస్తరణ పనులకు ముహూర్తం ఫిక్స్ అయింది.హైదరాబాద్ ? విజయవాడ జాతీయ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు లైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు.

'సర్'తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం

ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

వైసీపీ అరాచకాలపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు ఆగ్రహం

సంక్షేమ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటాం. 2024 ప్రజా తీర్పును స్థానిక ఎన్నికల్లో పునరావృతం చేస్తాం. ఓటమి భయంతో తిరుపతి, పుంగనూరు, రాయచోటిలో వైసీపీ నేతలు అరాచకాలు సృష్టిస్తున్నారు. మిథున్ రెడ్డి వాహనంతో కార్యకర్తలను ఢీకొట్టేలా వేగంగా వెళ్లడం, అడ్డుకున్న వారిపై దాడులకు ప్రయత్నించడం వంటి ఘటనలు ఆందోళనకరం' అని మాధవ్ అన్నారు. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు మహిళా అభ్యర్థుల నామినేషన్లకు ఆటంకం కలిగించారని మాధవ్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజల మద్దతు లభించదనే భయంతోనే ప్రతిపక్షం భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ధర్మవరంలో బీజేపీ శ్రేణులపై వైసీపీ తీరుపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన హత్యా రాజకీయాలు, ప్రస్తుత అరాచకాలకు ప్రజలు మద్దతు ఇవ్వరని ఆయన స్పష్టం. హింసకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడతామని మాధవ్ వెల్లడించారు. అన్ని స్థానాల్లో ఐక్యంగా పనిచేస్తూ అఖండ మెజారిటీ సాధిస్తామని, 2024 ఎన్నికల ప్రజా తీర్పును పునరావృతం చేస్తామని బీజేపీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, హింసకు తావులేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను ఎదుర్కోవాలని మాధవ్ పిలుపునిచ్చారు. చౌకబారు రాజకీయ ఎత్తుగడలకు పాల్పడితే సహించేది లేదని, ప్రజలను భయపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు మానుకోవాలని పీవీఎన్ మాధవ్ హెచ్చరించారు.

రబీ సాగుపై నీలినీడలు..!

హైదరాబాద్ : ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి.ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు.ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళ్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు.సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటిస్తారోనని రైతులు చూస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూస్తామని హామీ ఇస్తేనే రైతులు ముందుకు వస్తారు. లేదంటే సాగుకు దూరంగా ఉండటమే మేలని భావిస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు కూడా దెబ్బతిన్నాయి. పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు దాణా దొరకకపోవడం రైతులను కృంగదీస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, రైతులకు ఏవిధంగా భరోసా ఇస్తుంది అనేది రానున్న కాలంలో తేలనున్న ప్రధానమైన అంశం.ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి సమగ్రమైన కార్యాచరణ అవసరం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయం అందించాలి. గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటిని వృథా కాకుండా చూడాలి. అధికారుల పర్యవేక్షణలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తేనే కొంతవరకు నష్టాన్ని తగ్గించవచ్చు. లేదంటే వ్యవసాయ రంగానికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వచ్చే యాసంగి సీజన్ రాష్ట్రంలో రైతుల జీవితాలను తలకిందులు చేసేలా కనిపిస్తోంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి సరైన నిర్ణయాలు తీసుకుంటేనే అన్నదాతలు ఆత్మహత్యల బారిన పడకుండా బతకగలరు.

తెలంగాణ సీఎంవోపై పర్సంటేజీ ఆరోపణలు

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టుల టెండర్ల కేటాయింపులు, బిల్లుల చెల్లింపులపై అవకతవకలు, అవినీతి ఆరోపణలు గుప్పిస్తూ ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నామా రమేశ్.. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయకత్వానికి లేఖ రాసి దాన్ని మీడియాకు లీక్ చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ పరిధిలోని రేడియల్ రోడ్-2 ప్రాజెక్టు మూడు ప్యాకేజీల టెండర్లలో అక్రమాలు జరిగాయని ఆయన లేఖలో వివరించారు. సాధారణంగా 10 నుంచి 12 పెద్ద కంపెనీలు పాల్గొనే ఇలాంటి ప్రతిష్టాత్మక టెండర్లలో.. కేవలం నాలుగు సంస్థలు మాత్రమే పాల్గొనేలా సీఎం కార్యాలయం నుంచి ఇతర కాంట్రాక్టర్లకు బెదిరింపు ఫోన్ కాల్స్ వెళ్లాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే నిర్ణయించిన సంస్థలకే పనులు కట్టబెట్టేలా ముందస్తు ఒప్పందాలు కుదిరాయని అందులో పేర్కొన్నారు.ఈ టెండర్ల ప్రక్రియలో సుశీ ఇన్‌ఫ్రా సంస్థను ఉద్దేశపూర్వకంగానే డిస్క్వాలిఫై చేశారని నామా రమేశ్ లేఖలో ప్రముఖంగా లేవనెత్తారు. ఇండో-చైనా సరిహద్దు వంటి అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో 250 కిలోమీటర్లకు పైగా రోడ్లను విజయవంతంగా నిర్మించిన అపార అనుభవం సుశీ ఇన్‌ఫ్రాకు ఉందని తెలిపారు. టెక్నికల్ ఎవాల్యుయేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన అనుభవ పత్రంపై ఎస్ఈ కౌంటర్‌సైన్ లేదనే కుంటిసాకుతో దానిని తిరస్కరించారని, ఆ తర్వాత ప్రత్యామ్నాయ పత్రాలు సమర్పించినా అధికారులు నిరాకరించారని పేర్కొన్నారు. ఎల్-1 బిడ్డర్లు నిర్దేశిత విలువ కంటే 3 నుంచి 15 శాతం అధిక ధరలను కోట్ చేయగా.. సుశీ ఇన్‌ఫ్రా కోట్ చేసిన ధరలు దాదాపు రూ.600 కోట్లు తక్కువగా ఉన్నప్పటికీ, ఆ సంస్థను పక్కనపెట్టి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని లేఖలో ఆరోపించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే.. రాజగోపాల్ రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాను లక్ష్యంగా చేసుకుని ఈ అన్యాయానికి పాల్పడ్డారని పేర్కొంటూ సంస్థ ఇప్పటికే కోర్టును ఆశ్రయించిందని వెల్లడించారు.ఈ టెండర్ల గోల్‌మాల్‌తో పాటు, రాష్ట్రంలో ప్రాజెక్టుల కేటాయింపులకు గాను కాంట్రాక్టర్ల నుంచి ఏకంగా 15 శాతం కమిషన్లు డిమాండ్ చేస్తున్నారనే సంచలన ఆరోపణను కూడా లేఖలో ప్రస్తావించారు. ఇది బహిరంగ రహస్యమైనప్పటికీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ నోరు మెదపడం లేదని, కమిషన్లు చెల్లించిన కాంట్రాక్టర్లకే బిల్లుల విడుదలలో ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. గత మూడేళ్లుగా ధ్రువీకరించిన బిల్లులకు సంబంధించి దాదాపు రూ.20,000 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయించుకోవడానికి కూడా భారీ ఎత్తున కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్లు ప్రాణాలు కోల్పోయారని, నిరాశానిస్పృహల్లో ఉన్నారని పేర్కొన్నారు. పాత పనులకు బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం.. కొత్త టెండర్లను ఎలా పిలుస్తుందో అర్థం కావడం లేదని నిలదీశారు.ఈ తీవ్రమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తక్షణమే జోక్యం చేసుకోవాలని నామా రమేశ్ విజ్ఞప్తి చేశారు. ఏ శాఖకు గానీ, రాజకీయ పార్టీకి గానీ ఎలాంటి కమిషన్లు ఇవ్వాల్సిన అవసరం లేకుండా.. బిల్లులన్నీ ఎప్పటికప్పుడు సకాలంలో చెల్లించేలా పారదర్శక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అధికారం ఉన్నవారితో కుమ్మక్కై పనులు దక్కించుకునే ప్రీ-అరేంజ్డ్ టెండర్ల సంస్కృతికి చరమగీతం పాడుతూ సుశీ ఇన్‌ఫ్రాకు మద్దతుగా నిలవాలని, అర్హులైన కాంట్రాక్టర్లందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఓపెన్ టెండరింగ్ విధానాన్ని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. నిర్మాణ రంగాన్ని అవినీతి, అవకతవకల నుంచి కాపాడేందుకు కాంట్రాక్టర్లంతా ఐక్యంగా పోరాడాలని స్పష్టం చేశారు.లేఖను బయట పెట్టడం మాత్రమే కాదు.. మీడియాతోనూ ఇవే ఆరోపణలు చేశారు. ఈ నామా రమేష్‌కు.. ఇంటి పేరు కారణంగా చాలా మంది మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు సంబంధించిన వారని అనుకుంటున్నారు కానీ.. ఈ నామా రమేష్ కు మాజీ ఎంపీకి ఎలాంటి సంబంధం లేదు.

====================

పాత ప్రభుత్వాన్ని తిడుతూ కాలం గడుపుతారా?

నిర్వహించి ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేస్తారా? లేక పాత ప్రభుత్వాన్ని తిడుతూ కాలం గడుపుతారా? అని నిలదీశారు. తన తోడబుట్టిన వారిని సైతం కిరాయి మనుషులతో తిట్టిస్తున్న వ్యక్తి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని కవిత ఆరోపించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్నారో లేదో తనకు తెలియదని చెప్పారు. అయితే, పలువురు ఎమ్మెల్యేల పొలాల్లోనూ మోటార్లు ఉన్నట్లు విన్నానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, సాగునీటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

దేశాన్ని అస్థిర పరిచేందుకు, ప్రభుత్వాన్ని కూల్చేందుకే ఆందోళనలు

రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యవస్థలు బలికాకూడదు. ఈ వాస్తవాన్ని ప్రతిపక్షాలు గుర్తించాలి. 1975లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశ చరిత్రలో క్షమించరాని నేరం. ఆ తర్వాత 1984లో జరిగిన అల్లర్లకు కూడా కాంగ్రెస్ పార్టీనే కారణం. 1990లో తన ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి రామ భక్తులు, కరసేవకుల రక్తాన్ని చిందించారు" అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు.

సింగరేణి కార్మికులు చనిపోతే పట్టించుకోని కేసీఆర్

అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణికి గడ్డం పెంచుకుని వస్తే లాభం ఏమిటీ అని కేటీఆర్‌ను ఆయన నిలదీశారు.కేసీఆర్‌ను జగిత్యాల మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి తిట్టినట్లు ఎవరూ తిట్టలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని గతంలో జీవన్ రెడ్డి ఆరోపించ లేదా? అని గుర్తు చేశారు. అంతేకాదు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను జీవన్ రెడ్డి దెయ్యం, భూతం అని అభివర్ణించారని వివరించారు. ఇక హోం మంత్రిని కేసీఆర్ గేటు బయటే ఆపేశారని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలను తమ సీఎం రేవంత్ రెడ్డి విమానంలో పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉన్న తేడా ఇదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

ఉస్మానియా.. ఎందుకీ కష్టాలు

హైదరాబాద్ : హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పేరుకు పెద్దాసుపత్రి అయినా లోపల పరిస్థితులు పూర్తిగా దారుణంగా మారాయి. రోజువారీ వైద్యం కోసం వేలాది మంది రోగులు వస్తున్నప్పటికీ కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఎక్స్ రే తీయాలన్నా యంత్రాలు పనిచేయక రోగులు తమ స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు తీసుకుని వైద్యులకు పంపాల్సిన దుస్థితి నెలకొంది. మూలపడిన సీటీ స్కాన్ యంత్రాలు రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉన్న సౌకర్యాలు కూడా నేడు కరువయ్యాయి. ఉచిత వైద్యం అందే ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కోల్పోయి రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డాక్టర్లే స్వయంగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేపట్టాల్సి వస్తోందంటే అక్కడి సమస్యల తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, సప్లయర్లు మందుల సరఫరా నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. రూ.600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నట్లు సమాచారం.ఉస్మానియా ఆసుపత్రిలో కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ వంటి 18 రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు ఉన్నా గుండె జబ్బుతో వచ్చేవారికి స్టెంట్ వేసే నాథుడు లేడు. ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి ఏకంగా నాలుగేళ్లు దాటిపోవడం అక్కడి అత్యంత దయనీయ పరిస్థితిని కళ్లకు కడుతోంది. క్యాథ్ ల్యాబ్ పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో నిమ్స్ ఆసుపత్రికి రోగులను రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనస్తీషియా విభాగంలో కీలక పరికరాలు లేవు. ఆర్థోపెడిక్ సర్జరీలకు అవసరమైన ఇంప్లాంట్లు రావడం లేదు. చివరికి కుట్లు వేసేందుకు ఉపయోగించే నీడిల్స్ సూచర్ మెటీరియల్స్ కూడా అందుబాటులో లేవని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే బైపాస్ యంత్రానికి కనీసం బ్యాటరీ బ్యాకప్ కూడా లేదు. ఈ సమస్యల కారణంగా వైద్య విద్యార్థుల శిక్షణ కూడా తీవ్రంగా దెబ్బతింటున్నది. ఆపరేషన్ థియేటర్లలో సౌకర్యాలు లేకపోవడంతో శస్త్రచికిత్సలు అర్ధంతరంగా ఆగిపోతున్నాయి.ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం దాతలు దొరికినా సర్జరీ చేసేందుకు అవసరమైన పరికరాల కొరత వేధిస్తోంది. ఐదు నెలలుగా లివర్ మార్పిడి కోసం తిరుగుతున్న చిన్నారి పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అనుమతులు అన్నీ లభించినా మందులు లేవనే సాకుతో వైద్యం ఆలస్యం అవుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులలో లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేక మధ్యతరగతి పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆసుపత్రికి అవసరమైన మందులు సర్జికల్స్ సప్లై చేసేందుకు ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ నిరాకరించింది. ఒక్క ఉస్మానియా ఆసుపత్రి నుంచి మాత్రమే సుమారు రూ.35 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని సప్లయర్లు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని వారు వాపోతున్నారు. పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే మళ్లీ సరఫరా ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నిధుల కొరత కారణంగా అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి.తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అందాల్సిన మందుల సరఫరా కూడా నిలిచిపోయింది. ఉస్మానియా మాత్రమే కాకుండా అనుబంధంగా ఉన్న ఎమ్ఎన్‌జే, పేట్లబురుజు మెటర్నిటీ, నీలోఫర్ ఆసుపత్రులలో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. వైద్య విద్యార్థులు పీజీ సీట్లు సాధించి ఇలాంటి పెద్దాసుపత్రికి వచ్చినా సరైన రోగుల శస్త్రచికిత్సలు నేర్చుకోలేకపోతున్నారు. వైద్య పరికరాలు రిపేర్ చేయించే నాథుడు లేకపోవడంతో లక్షలాది మంది రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. అధికారులు ప్రభుత్వ పెద్దలు స్పందించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అంతా కోరుతున్నారు. బకాయిలన్నీ చెల్లించి సప్లయర్లు మళ్లీ ముందుకు వస్తేనే ఆసుపత్రి గాడిన పడుతుంది.

గంగుల కమలాకర్ పోరాటంతో సాగునీరు

కేసీఆర్, గంగుల చిత్రపటాలకు రైతుల పాలాభిషేకం

కరీంనగర్ : సాగునీటి కోసం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన పోరాటం ఫలించడంతో రూరల్ మండలానికి నీరు చేరింది. దీంతో నగునూరు, ఇరుకుల్ల గ్రామాలకు చెందిన రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. డీ-86 కెనాల్ వద్ద నీటిలోకి దిగి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ.. పంటలు ఎండిపోయే దశలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన గంగుల కమలాకర్ స్వయంగా చొప్పదండికి వెళ్లి రెగ్యులేటర్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయించారని తెలిపారు. ఆయన చొరవతోనే రూరల్ మండలానికి సాగునీరు అందిందని పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న గంగుల సేవలను మరువలేమని అన్నారు. సాగునీరు అందడంతో పంటలను కాపాడుకునే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలిచి సాగునీటి కోసం పోరాడిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదానానికి వచ్చిన భక్తులకు మంచినీటి కష్టాలు

భద్రాద్రి కొత్తగూడెం : భక్తులకు అన్నదానం చేయడం పుణ్యకార్యమే! కానీ ఆ కార్యక్రమానికి వచ్చే భక్తులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేకపోతే ఆ ఏర్పాట్ల ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పరిధిలోని పైలెట్ కాలనీ, సివిల్ వన్, సీ.ఎస్.పీ. కాటా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శు క్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎదుర్కొన్న ఇబ్బందులు చర్చనీయాంశంగా మారాయి. కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అయితే, వచ్చిన భక్తులకు తగిన మంచినీటి సౌకర్యం లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. అన్నదానం వంటి సేవా కార్యక్రమానికి హాజరైన భక్తులకు కనీస అవసరాలు కూడా అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆలయ కమిటీ సభ్యులు కె. రవి, ఎం. పవన్ సతీష్‌లను అడిగినప్పుడు, 37 మంది శాశ్వత కార్మికుల నుంచి ఒక్కొక్కరి వద్ద సుమారు రూ.1,500 చొప్పున విరాళాలు సేకరించినట్లు చెబుతున్నారని సమాచారం. అయితే, ఈ విరాళాల సేకరణ, ఖర్చుల వివరాలు, అన్నదాన కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కార్మికులు తమ కష్టార్జిత సొమ్ములో నుంచి భక్తుల సేవ కోసం విరాళాలు అందిస్తుంటే, ఆ నిధులతో నిర్వహించే కార్యక్రమంలో భక్తులకు కనీస సౌకర్యాలు ఎందుకు కల్పించలేకపోయారన్న ప్రశ్నకు సంబంధిత నిర్వాహకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సింగరేణి సంస్థలో కార్మికుల సంక్షేమం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పే యాజమాన్యం.. ఇలాంటి కార్యక్రమాల్లో భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆలయంలో అన్నదానం నిర్వహించడం ఒక్కటే కాకుండా, భక్తులకు తాగునీరు, క్రమబద్ధమైన భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి కనీస సౌకర్యాలు కల్పించడం కూడా అంతే ముఖ్యం.భక్తులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోతే, సేవా కార్యక్రమాల నిర్వహణలో పర్యవేక్షణ ఎక్కడుందన్న సందేహాలు కలగడం సహజం. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించి యాజమాన్యం లేదా ఆలయ కమిటీ వివరణ తెలియాల్సి ఉంది. కార్మికుల నుంచి సేకరించిన విరాళాల మొత్తం ఎంత? ఆ నిధుల్లో ఎంత మొత్తం అన్నదానానికి ఖర్చు చేశారు? మంచినీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు ఎందుకు తీసుకోలేదు? భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏం చేయబోతున్నారు? అనే అంశాలపై ఆలయ కమిటీ, సంబంధిత సింగరేణి అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఇకనైనా స్పందించాలి.. భక్తులకు సౌకర్యాలు కల్పించాలి...!అన్నదానం అంటే కేవలం భోజనం పెట్టడం మాత్రమే కాదు.. భక్తులు గౌరవంగా, సౌకర్యవంతంగా భోజనం చేసేలా ఏర్పాట్లు చేయడం కూడా సేవలో భాగమే. కార్మికుల విరాళాలతో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి రూపాయికి పారదర్శకత ఉండాలి. భక్తులకు తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. విమర్శలకు తావివ్వకుండా, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కార్మికుల విరాళాలకు గౌరవం దక్కేలా, భక్తులకు ఇబ్బందులు కలగకుండా సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి.

మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు

గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడికల్ షాపులపై నార్కోటిక్,డ్రగ్స్ నిరోధక శాఖ మరియు సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.ఈ తనిఖీల్లో ట్రామడాల్, టాపెంటడాల్, నైట్రాజెపామ్, ప్రెగాబాలిన్, జోల్పిడెమ్, అల్ప్రాజోలం,కోడిన్ కలిగిన దగ్గు సిరప్‌ల విక్రయాలకు సంబంధించిన రికార్డులు,వైద్యుల ప్రిస్క్రిప్షన్లు,సేల్స్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత ఔషధ చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిట్ట శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుల చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా అవసరమైన నియంత్రిత మందులను నిబంధనల ప్రకారమే విక్రయించాలని మెడికల్ షాపుల యజమానులు, సిబ్బందికి సూచించారు. మందుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అనధికారికంగా నియంత్రిత లేదా నిషేధిత మందులను విక్రయించడం, సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎల్‌నినోలో విద్యుత్ సమస్యను ఎదుర్కోవడం ఎలా?

తెలంగాణ విద్యుత్ రంగం ఒక కీలకమైన మలుపు వద్ద నిలబడింది. ఒకప్పుడు వేసవిలో మాత్రమే విద్యుత్ డిమాండ్, వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుతుందనే భావనను ప్రస్తుతం తలక్రిందులు చేస్తున్నది. ఈ వర్షాకాలం సెప్టెంబర్ నెల ముగిసే సమయానికి రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 20,000 మెగావాట్లకు చేరువైంది. ఎన్‌నినో ప్రభావం వలన ఏర్పడిన అనూహ్య పరిణామమిది. సెప్టెంబర్ చివరి రోజుల్లో 19,000 మెగావాట్లు దాటిన డిమాండ్ అక్టోబర్ 1న 19,892 మెగావాట్లకు చేరుకోవడం భవిష్యత్తులో ఏర్పడబోయే పరిస్థితులకు ఒక హెచ్చరిక. వాతావరణ మార్పులు, వర్షాభావం, వ్యవసాయ బోర్ల వాడకం, లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్, పట్టణీకరణ, పరిశ్రమలు, ఉక్కపోత కారణంగా పెరిగిపోయిన కూలింగ్ వ్యవస్థల వినియోగం, డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు తదితరాలన్నీ కలిపి తెలంగాణ విద్యుత్తు వ్యవస్థను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల సాధారణ పరిస్థితుల్లో తగ్గిపోవాల్సిన వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. భూగర్భజలమట్టాలు పడిపోవడం వలన బోర్లను ఎక్కువసేపు నడపడంతో విద్యుత్ వినియోగం, డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఇదే సమయంలో భారీ ఎత్తిపోతల పథకాలు విద్యుత్ వినియోగం వలన డిమాండ్ అసాంతం పెరిగిపోయింది. భవిష్యత్తులో నీటి అవసరాలు పెరిగే కొద్దీ లిఫ్ట్ వినియోగం మరింతగా పెరగవచ్చు. ఇప్పటికే డిమాండ్ 20వేల మెగావాట్లకు చేరుకున్నదంటే రాబోయే యాసంగి కాలానికి 25,000 మెగావాట్ల డిమాండును దృష్టిలో పెట్టుకొని



ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా 'సర్' తనిఖీలో ముస్లిం ఓటర్లే టార్గెట్? ఉంది. బహిరంగ మార్కెట్లో ఖరీదైన విద్యుత్తును కొనడం కాకుండా భవిష్యత్తు అవసరాలకు సరిపడా ఉత్పత్తి, సరఫరా, నిల్వ సామర్థ్యం, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. పెరుగుతున్న డిమాండును తీర్చడానికి కేవలం పగటిపూట అందుబాటులో ఉండే సోలార్, నీటి లభ్యత మీద ఆధారపడే జలవిద్యుత్‌లపై ఆధారపడకుండా బేస్‌లోడ్‌గా పరిగణించబడే థర్మల్ విద్యుత్ కేంద్రాలను పూర్తి సామర్థ్యంతో నడపడానికి అవసరమైన బొగ్గు నిల్వలు, అత్యవసర పరికరాలను సంసిద్ధం చేసుకోవాల్సిన అవసరముంది. నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడానికి సింగరేణి సంసిద్ధంగా లేని ప్రస్తుత పరిస్థితుల్లో కోల్ ఇండియా, మహానది కోల్ ఫీల్డ్, నైనీ బొగ్గు గనిలాంటి వివిధ మార్గాల ద్వారా తెలంగాణ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన 30-40 మిలియన్ టన్నుల బొగ్గు అవసరాలకు యుద్ధప్రాతిపదికన ఉపక్రమించాలి. థర్మల్ కేంద్రాలను పీక్ డిమాండును తట్టుకోవడానికి, గ్రిడ్ బ్యాలెన్సింగ్ చేయడానికి నేర్పుగా ఉపయోగించుకోవాల్సిన సందర్భం. హైదరాబాద్ మహానగరం, పారిశ్రామిక కారిడార్లు, కొత్త డేటా సెంటర్ల కోసం ట్రాన్స్‌మిషన్ ప్లానింగ్ అవసరం. ఇప్పటికే ఒత్తిడికి గురవుతున్న 400 కెవి, 220 కెవి, 132 కెవి ఇహెచ్‌టి సబ్-స్టేషన్లను గుర్తించి డిమాండును తట్టుకునే ప్రత్యామ్నాయ మార్గాలను యుద్ధప్రాతిపదికన ఎంచుకోవాలి. అవసరమైన చోట హెచ్‌టియల్‌యస్ కండక్టర్ వాడడం ద్వారా ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. డిమాండు హెచ్చరికలు ఉన్న చోట అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలి. మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఇ-పేపర్ యాక్సెస్-చాశ్రీంశీ =ముఁ - 'ఎల్‌నినో'తో పొంచి ఉన్న కరవు పంపిణీ వ్యవస్థలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 33 కెవి, 11 కెవి ఫీడర్లు, 33/11 కెవి సబ్- స్టేషన్లు, ఎక్కడెక్కడ ఓవర్‌లోడ్ అవుతున్నాయో గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఫీడర్ల విభజన, నూతన సబ్-స్టేషన్లు, లైన్ల నిర్మాణం చేపట్టి పంపిణీ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరముంది.

కాంగ్రెస్ ఓటు చోరీ సభ - సొంత ప్రభుత్వంపైనే అవిశ్వాసమా?

హైదరాబాద్ అక్టోబరు 16 : తెలంగాణ వేదికగా భారీ ఎత్తున ఓటు చోరీ సభను నిర్వహించాలని, దీనికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, దేశంలో ఈవీఎంల దుర్వినియోగం , ఓటర్ల తొలగింపుపై జాతీయ స్థాయిలో సాగిస్తున్న పోరాటంలో భాగంగా హైదరాబాద్‌లో ఈ బహిరంగ సభను ప్లాన్ చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గడ్డపై ఈ రకమైన సభను నిర్వహించడం రాజకీయంగా పెద్ద వ్యూహాత్మక తప్పిదమని, ఇది తమ సొంత ప్రభుత్వం సాధించిన ప్రజానుకూల విజయాన్ని తమకు తామే ప్రశ్నించుకోవడం లాంటిదని పొలిటికల్ సర్కిళ్లలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గత శాసనసభ ఎన్నికల్లో ఇదే కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో, అవే ఈవీఎంల ద్వారా జరిగిన పోలింగ్‌లోనే కదా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 64 స్థానాలు సాధించి, పదేళ్ల బిఆర్ఎస్ రహిత పాలనకు తెరదీస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీఠాన్ని అధిరోహించింది? తాము గెలిచిన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా పవిత్రంగా, పారదర్శకంగా జరిగిందని.. ప్రజా తీర్పు వెల్లువెత్తిందని సంబరాలు చేసుకుని, బిజెపి, ఇతర ప్రత్యర్థి పార్టీలు గెలిచిన చోట్ల మాత్రం ఓటు చోరీ జరిగిందని ప్రచారం చేయడం పచ్చి ద్వంద్వ నీతి కాదా అన్న ప్రశ్నవినిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై నెటిజన్ల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి శ్రేణుల నుంచి సెటైర్లు పేలుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఈవీఎంలు సరిగ్గా పనిచేసి, పక్కనే ఉన్న మహారాష్ట్ర , లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే ఈవీఎంలలో తప్పు ఉందనడం ఎంతవరకు సమంజసమని నెటిజన్లు నిలదీస్తున్నారు. సొంత రాష్ట్రంలో సభ పెట్టి ఓటు చోరీ అనడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన విజయంపై కాంగ్రెస్ అధిష్ఠానమే అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సంకేతాలు వెళ్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో మోదీ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసేందుకు చేస్తున్న ఈ పోరాటం.. హైదరాబాద్‌ను వేదికగా చేసుకోవడం వల్ల స్థానిక రాజకీయాల్లో అధికార పార్టీకి తీవ్ర నష్టం చేకూర్చే ప్రమాదం ఉంది.తెలంగాణలో బిఆర్ఎస్ ఇప్పటికే కాంగ్రెస్ హామీల అమలు నిరసనలు తెలుపుతోంది. ఈ సమయంలో కాంగ్రెస్ స్వయంగా ఈవీఎంలు, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించేలా సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ తీరును బిఆర్ఎస్, బిజెపిలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పక్కా ప్లాన్ చేసుకుంటాయి. ఏదైనా రాజకీయ పోరాటం చేసేటప్పుడు ఆ వేదిక ఎక్కడ ఉందనేది అత్యంత కీలకం. బిజెపి బలంగా ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లేదా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ ఓటు చోరీ సభలను నిర్వహిస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా లబ్ధి చేకూరేది. కానీ తమ సొంత ప్రభుత్వం కొలువుదీరిన తెలంగాణలో ఈ తరహా సభ పెట్టడం వల్ల.. కాంగ్రెస్ గెలిస్తేనేమో ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. ప్రత్యర్థులు గెలిస్తే ఓటు చోరీ జరిగినట్లా? అనే ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ నేతలు సరైన సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం స్థిరమైన పాలన అందిస్తున్న తరుణంలో, రాహుల్ గాంధీని ఇలాంటి వివాదాస్పద అంశంతో తెలంగాణకు తీసుకురావడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించే వేదికగా మార్చుకుంటే కాంగ్రెస్‌కు ఎక్కువ మేలు జరిగేదని ఆ పార్టీలోని సీనియర్ నేతలే గుసగుసలాడుతున్నారు. జాతీయ స్థాయి రాజకీయ ఎజెండాను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడంలో కాంగ్రెస్ మరోసారి తడబడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

గురుకుల పాఠశాలలలోని వసతులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల:గురుకుల పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల పరిధిలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, హాస్టళ్లలో ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే సమయానికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులను కల్పించేందుకు అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు మంజూరైన పుస్తకాలు, యూనిఫామ్ తో పాటు ఇతర అవసరమైన సామాగ్రి విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కె.వై. ప్రసాద్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేశ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు,గురుకుల పాఠశాలలు, కళాశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ, దుర్గామాత నిమజ్జనాలకు విస్తృత ఏర్పాట్లు:

మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ అక్టోబర్ 16 : సద్దుల బతుకమ్మ పండుగ, దుర్గామాత విగ్రహాల నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల నిధులతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు, అధికారులతో కలిసి నగరంలోని పలు బతుకమ్మ పాయింట్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మానేరు డ్యామ్, మానేరు వాగు పరివాహక ప్రాంతాలతో పాటు మార్కండేయ నగర్, శివనగర్, సప్తగిరి కాలనీ, గౌతమి నగర్, వేదభవన్, కొత్తపల్లి, గోపాల్‌పూర్, దుర్షేడ్ తదితర ప్రాంతాల్లో లైటింగ్, సౌండ్ సిస్టమ్, స్టేజీలు, బారికేడింగ్, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గజ ఈతగాళ్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు ఈ నెల 21న జరిగే దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి మానకొండూర్, కొత్తపల్లి చెరువులను ప్రత్యేక పాయింట్లుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అక్కడ భారీ క్రేన్లు, మెరుగైన లైటింగ్, తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. నగర ప్రజలు, దుర్గామాత మండపాల నిర్వాహకులు అధికారులకు సహకరించి పండుగలను భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా నిర్వహించుకోవాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, పలువురు కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర మంత్రివర్గంలో వేడెక్కిన రీషఫుల్

ఢిల్లీ.అక్టోబరు 16 : కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దీపావళి పండుగకు ముందే తమ మంత్రివర్గంలో భారీ మార్పులు, చేర్పులు చేపట్టనుందనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ తన మంత్రి పదవితో పాటు రాజ్యసభ్యత్వానికి హఠాత్తుగా రాజీనామా చేయడంతో కేబినెట్ విస్తరణపై చర్చ ఒక్కసారిగా వేడెక్కింది. గతంలో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ కసరత్తుకు ఇప్పుడు అధిష్ఠానం ఆఖరి రూపం ఇస్తోందని, త్వరలోనే కొత్త మంత్రుల చేరిక, ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులపై స్పష్టత రానుందని సమాచారం.తమిళనాడులో బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకే మురుగన్ రాజీనామా చేశారని పార్టీ వర్గాలు చెప్తున్నప్పటికీ, కేంద్రంలో ఖాళీ అయిన పదవులను భర్తీ చేయడం అధిష్ఠానానికి అత్యవసరంగా మారింది. అంతకుముందు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో విద్యాశాఖ బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అదనంగా అప్పగించారు. ఈ నేపథ్యంలో అదనపు భారంతో ఉన్న శాఖలను విభజించి, కొత్త ముఖాలకు అవకాశం కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.బి.ఎల్. వర్మ, హర్దీప్ సింగ్ పూరి, జార్జ్ కురియన్, రవ్నీత్ సింగ్ బిట్టు వంటి కీలక నేతల రాజ్యసభ పదవీకాల ముగింపు, పునరుద్ధరణ అంశాలు కూడా కేబినెట్ కూర్పును ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్ వంటి కీలక రాష్ట్రాల్లో జరగనున్న శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమతుల్యత దెబ్బతినకుండా పంకజ్ చౌధరి, హర్ష్ మల్హోత్రాల ఉదాహరణల తరహాలోనే ప్రభుత్వ పదవులు, పార్టీ బాధ్యతల మధ్య సమర్థవంతమైన సమన్వయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోంది

కాక్రోచ్‌లకు దేశం బయట నుంచి ఫుల్ సపోర్ట్

ఢిల్లీ, అక్టోబరు 16 : దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుని గందరగోళం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ వెనుక అంతర్జాతీయ శక్తులు పనిచేస్తున్నాయన్న అనుమానాలకు రోజురోజుకూ బలమైన సాక్ష్యాలు లభిస్తున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలలో అల్లర్ల ద్వారా ప్రభుత్వాలను కూల్చివేసి అరాచకం సృష్టించిన కలర్ రివల్యూషన్ మోడల్‌ను ఇప్పుడు భారతదేశంలోనూ ప్రయోగించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద కుట్ర జరుగుతోందన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. విచిత్రమేమిటంటే.. భారత్‌లో కాక్రోచ్ పార్టీ నిర్వహించే నిరసనలకు క్షేత్రస్థాయిలో సామాన్య ప్రజల నుంచి కనీస స్పందన గానీ, స్వచ్ఛంద మద్దతు గానీ లభించడం లేదు కానీ విదేశీ గడ్డల నుంచి, విదేశీ లాబీయిస్టుల నుంచి మాత్రం వీరికి అనూహ్యంగా వెల్లువలా సమర్థన లభిస్తుండటం యావత్ దేశాన్ని విస్మయానికి గురిచేస్తోంది.ప్రతీసారీ భారత్‌కు వ్యతిరేకంగా స్వరం వినిపించే భారత సంతతికి చెందిన అమెరికన్ డెమోక్రాట్ నాయకురాలు ప్రమీలా జయపాల్ వంటి విదేశీ రాజకీయ ప్రముఖుల నుంచి మొదలుకొని, భారత చట్టాల ఉల్లంఘనలతో గతంలోనే దేశం నుంచి బహిష్కరణకు గురైన వివాదాస్పద ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వరకు అందరూ కాక్రోచ్ ముఠాకు బాహాటంగా వకాల్తా పుచ్చుకుంటున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విధించిన ఆంక్షలను మానవ హక్కుల ఉల్లంఘన గా చిత్రీకరిస్తూ ఆమ్నెస్టీ అంతర్జాతీయ వేదికలపై ప్రకటనలు గుప్పించడం, అరెస్టయిన కాక్రోచ్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలంటూ డిమాండ్లు చేయడం చూస్తుంటే.. వీరంతా ఒకే విదేశీ స్క్రిప్ట్‌ను పాటిస్తున్నారన్నది తేటతెల్లమవుతోంది.ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించే కొందరు బడా సంపన్నులు, అంతర్జాతీయ డోనర్లు కాక్రోచ్ పార్టీకి, దాని నేత అభిజీత్ దిప్కేకు భారీగా విదేశీ నిధులు సమకూరుస్తున్నారంటూ ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ ఇటీవల చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రపంచ అగ్రరాజ్యాల సరసన నిలబడటాన్ని జీర్ణించుకోలేని కొన్ని విదేశీ శక్తులు.. విదేశాల్లో చదువుకున్న వ్యక్తులను పావులుగా వాడుకుంటూ స్థానికంగా గొడవలు రగిల్చేందుకు నిధులు కుమ్మరిస్తున్నారని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.సొంత దేశంలో ప్రజలు తిరస్కరించినప్పటికీ.. అమెరికా నేతలు, విదేశీ మీడియా, నిషేధిత స్వచ్ఛంద సంస్థలు పదేపదే వీరికి అంతర్జాతీయ కవరేజీ ఇస్తుండటం టూల్‌కిట్ రాజకీయాలను స్పష్టంగా రుజువు చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో దేశాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు విదేశాల నుంచి అందుతున్న ఈ అదృశ్య హస్తాలపై నిఘా వర్గాలు మరింత లోతుగా దృష్టి సారించాల్సిన అవసరముందని, దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

తక్కువ బరువు కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహారం

డాక్టర్ నవ్య రావు, సర్పంచ్ ప్రతిమ

కమాన్ పూర్ : తక్కువ బరువుతో ఉన్న కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని రామగిరి రత్నాపూర్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బైరినేని నవ్య రావు, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రత్నాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమంనిర్వహించారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో "తక్కువ బరువుతో ఉన్న కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహార అనుబంధంగా వినియోగం" అనే అంశంపై ప్రథమ శ్రేణి ప్రదక్షణ క్షేత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ నవ్యరావు మాట్లాడుతూ, మునగ ఆకుల్లో విటమిన్లు, ఖనిజ లవణాలు, కాల్షియం, ఇనుము, ప్రోటీన్లు తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు. మునగ ఆకుల పొడిని చపాతీ పిండిలో తగిన మోతాదులో కలిపి వినియోగించడం ద్వారా రోజువారీ ఆహారంలో పోషక విలువలను పెంచుకోవచ్చని తెలిపారు. కౌమార దశలో బాలికల శారీరక ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణకు సమతుల్య ఆహారం ఎంతో ముఖ్యమని, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. తక్కువ బరువుతో ఉన్న బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలని వివరించారు.రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కార్యక్రమంలో పాల్గొని బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. గ్రామీణ మహిళలు, బాలికలు కృషి విజ్ఞాన కేంద్రం అందించే శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రోత్సహించారు.గ్రామీణ ప్రాంతాల్లో బాలికల పోషకాహార స్థితిని మెరుగుపరచడం, స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార వనరుల వినియోగంపై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శనా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని డాక్టర్ నవ్య తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు, మహిళలకు ఉచితంగా ఈ పౌష్టికాహార పిండిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బాద్రాపు.ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల.సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా.స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్,బత్తిని.ప్రశాంత్, బత్తుల రాజమని రమేష్,కలవేన రవి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో తోటి కోడళ్ళు మధ్య పోటీ.

నర్సీపట్నం మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తికరమైన సన్నివేశానికి తెరలేచింది. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థులుగా తోడికోడళ్ళు పోటీ పడుతున్నారు. టిడిపి చైర్ పర్సన్ అభ్యర్థిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి ఖరారు కాగా వైసిపి చైర్ పర్సన్ అభ్యర్థినిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు సొంత సోదరుడు వైసిపి నాయకులు చింతకాయల సన్యాసి పాత్రుడు అర్ధాంగి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత ఖరారు అయ్యారు. పద్మావతి శుక్రవారం ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తే అనిత ఆదివారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించారు. నేరుగా చైర్ పర్సన్ అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఉండడంతో పోటీ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది.

స్పోర్ట్స్

ఇంజిన్ మారిందంతే..
టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది!

భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి ప్రెస్ మీట్‌లో మాట్లాడాడు. మీడియాతో మాట్లాడిన సూర్య టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. తనకు ఇష్టమైన కెప్టెన్ రోహిత్ అని.. ఆటగాడిగా, కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపాడు. కెప్టెన్సీ మార్పు గురించి మాట్లాడుతూ కేవలం ఇంజిన్ మాత్రమే మారిందని, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుందని సూర్య తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కాదని.. సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్‌గా నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎంపిక చేశాడు. శ్రీలంక పర్యటనలో సూర్య పగ్గాలు చేపడుతున్నాడు. మీడియా సమావేశంలో సూర్యకుమార్ మాట్లాడుతూ%**% '2014 నుంచి రోహిత్ శర్మతో కలిసి ఆడుతున్నా. ఇద్దరం కలిసి దాదాపుగా 10 ఏళ్లు ఆడాం. రోహిత్ నుంచి నేను ఎన్నో విషయాలు

నేర్చుకున్నా. కెప్టెన్ అంటే ఎలా ఉండాలని హిట్‌మ్యాన్ సారథ్యం చూసే నేర్చుకున్నా' అని చెప్పాడు. 'రోహిత్ శర్మ గొప్ప నాయకుడు. అతడి లాంటి కెప్టెన్‌ను ఇప్పటివరకు చూడలేదు. హిట్‌మ్యాన్ ఎంతో మంది ఆటగాళ్లకు ఆదర్శం. జట్టులో పెద్దగా ఏ మార్పు లేదు. కెప్టెన్సీలో మాత్రమే మార్పు వచ్చింది. ప్రస్తుతం ఇంజిన్ మాత్రమే మారింది, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది. భారత జట్టు విజయాల కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తాను' అని సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, తనకు మధ్య ఉన్న అనుబంధం చాలా స్పెషల్ అని చెప్పాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున ఈ ఇద్దరు ఆడిన విషయం తెలిసిందే.

పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుంది బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్(!!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఐంటర్నెట్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యర్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు. కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియానీ భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూందీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయి. నాసిరకం దుస్తుల అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

కర్ణాటక ప్రీమియర్ లీగ్‌లో రాహుల్ ద్రవిడ్ కుమారుడు

భారత దిగ్గజ ఆటగాడు రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నాడు. క్రికెటర్ గా మారేందుకు వేగంగా అడుగులు వేస్తున్నాడు. తాజాగా సమిత్ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మహారాజా ట్రోఫీ టీ20 లీగ్‌లోకి అడుగు పెట్టాడు. బెంగళూరులో జరిగిన వేలంలో మైసూర్ వారియర్స్ ఫ్రాంచైజీ సమిత్‌ను కొనుగోలు చేసింది. ఆల్ రౌండర్ అయిన 18 ఏళ్ల సమిత్ ద్రవిడ్ గతంలో కర్ణాటక %ఖ%-19 జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2023-24 కూచ్ బెహార్ ట్రోఫీని గెలుచుకున్న కర్ణాటక జూనియర్ జట్టులో కూడా సమిత్ ద్రవిడ్ కూడా సభ్యుడు. కాగా మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో తన పేరును నమోదు చేసుకున్న రాహుల్ ద్రవిడ్ కుమారుడిని తొలిసారిగా మైసూర్ వారియర్స్ ఫ్రాంచైజీ రూ.50,000కు కొనుగోలు చేసింది. ఇప్పి కొన్నారు. దీని ప్రకారం ఈసారి మహారాజా ట్రోఫీ టీ20 లీగ్‌లో కరుణ్ నాయర్ మైసూర్ వారియర్స్ జట్టుకు సమిత్ ద్రవిడ్ ప్రాతినిధ్యం వహిస్తాడు. మైసూర్ వారియర్స్ జట్టు: కరుణ్ నాయర్ (కెప్టెన్), కార్తీక్ సిఎ, మనోజ్ భాండాగే, కార్తీక్ ఎస్‌యు, జగదీష్ సుచిత్, కృష్ణప్ప గౌతమ్, విద్యాధర్ పాటిల్, వెంకటేష్ ఎం, హర్షిల్ ధర్మాని, గౌతమ్ మిశ్రా, ధనుష్ గౌడ, సమిత్ ద్రవిడ్, దీపక్ దేవాడిగ, సుమిత్ కుమార్, సుహాన్ శ్రీవాస్తవ, జాస్పర్ %జ%, పర్దీక్ కృష్ణ, మహ్మద్ సర్ఫరాజ్ అష్రఫ్. మహారాజా ట్రోఫీ 2024 సెప్టెంబర్ 15 నుండి ప్రారంభమవుతుంది. అక్టోబర్ 1 వరకు కొనసాగుతుంది. ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మహారాజా ట్రోఫీ టీ20 లీగ్ వేలంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఎల్ఆర్ చేతన్ ఈసారి ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. గత సీజన్‌లో గుల్బర్గా మిస్టిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన చేతన్ ఈసారి రూ.8.2 లక్షలు పలికాడు. బెంగళూరు బ్లాస్టర్స్ జట్టు ఇతనిని కొనుగోలు చేసింది. లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్‌ను కూడా మంగళూరు డ్రాగన్స్ ఫ్రాంచైజీ రూ.7.6 లక్షలకు సొంతం చేసుకుంది.

ఫైనల్‌కు స్టార్ షూటర్ మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు శుభవార్త వెలువడింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్ మను భాకర్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు.. ఈ ఈవెంట్‌లో భారత పురుషుల ఆటగాళ్లు క్వాలిఫయర్‌లకు మించి పురోగతి సాధించలేదు. మను అద్భుత ప్రదర్శన చేసి లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించింది. బంగారు పతకాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. టాప్ 8లో ఉన్న షూటర్ మను భాకర్ ఫైనల్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. మను మొత్తం 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత స్టార్ షూటర్ మను భాకర్ అద్భుతంగా ఆరంభించి మొదటి మూడు సిరీస్‌ల తర్వాత రెండో స్థానంలో కొనసాగింది. మరో భారత షూటర్ రిదిమా సాంగ్వాన్ 24వ స్థానానికి పడిపోయింది. నాలుగో సిరీస్ తర్వాత మను మూడో స్థానానికి చేరుకుంది. మొదటి మూడు సిరీస్‌లలో ఆమె 97,97,98 పాయింట్లు సాధించగా.. నాలుగో సిరీస్‌లో 96 పాయింట్లు చేయగలిగింది. రిదిమా సంగ్వాన్ పునరాగమనం చేసి 24వ స్థానం నుంచి 16వ స్థానానికి ఎగబాకింది. సిరీస్-5లో కూడా మను నిలకడగా రాణించి 96 పాయింట్లు సాధించింది. కాగా.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో అర్జున్ సింగ్ చీమా, సరబ్జోత్ సింగ్ ఫైనల్స్‌కు చేరుకోవడంలో విఫలమయ్యారు. ఈ ఈవెంట్‌లో 33 మంది షూటర్లు పాల్గొన్నారు. టాప్-8లో నిలిచిన వ్యక్తి ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్నాడు. భారత్‌కు చెందిన సరబ్‌జోత్ సింగ్ 577 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. ఒక్క పాయింట్ తేడాతో ఫైనల్స్ కి చేరుకోలేకపోయాడు. అర్జున్ సింగ్ చీమా 574 పాయింట్లతో 18వ స్థానంలో నిలిచాడు.

కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

పెద్దపల్లి,జూలై27 : కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1595, ఔట్‌ఫ్లో 391 క్యూసెక్కులుగా ఉంది.

పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఆటగాళ్లకు ప్రధాని శుభాకాంక్షలు

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఒలింపిక్ క్రీడలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరిగిన ఓపెనింగ్ వేడుకతో అధికారికంగా ప్రారంభమైయ్యాయి. ఇక, పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత ఆటగాళ్లకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. భారత్‌లోని ప్రతి క్రీడాకారుడు దేశానికి గర్వకారణం.. వారందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తారని ఆశిస్తున్నాను అని ఇన్ స్టాగ్రామ్ వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాసుకొచ్చారు. ఇక, 117 మంది భారతీయ క్రీడాకారులు పాల్గొనే క్రీడల మహాకుంభ్ ఫ్రాన్స్ రాజధానిలో నేటి నుంచి అధికారికంగా ప్రారంభమవుతుంది. కాగా, ప్రసిద్ధ సెయిన్ నదిపై ఈ క్రీడలు ప్రారంభోత్సవం జరిగింది. ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవం స్టేడియంలో కాకుండా నదిపై నిర్వహించడం ఇదే మొదటిసారి. భారతీయ క్రీడాకారుల బృందం కూడా ఇందులో పాల్గొంది. ఇక, టోక్యో ఒలింపిక్స్-2020 కంటే భారత ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన కనబరుస్తారని అందరు భావిస్తున్నారు. హాకీ, షూటింగ్, బాక్సింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో భారత క్రీడాకారులు నేటి నుంచి పోటీపడుతున్నారు. అయితే, ప్రారంభ వేడుకల్లో కొందరు భారత ఆటగాళ్లు కనిపించలేదు. వారి షెడ్యూల్‌ను పరిగణలోకి తీసుకుని.. ప్రారంభ వేడుకల్లో కేవలం 78 మంది క్రీడాకారులు, 12 మంది అధికారులు మాత్రమే పాల్గొన్నారు.



తొలి బంగారు పతకం కొట్టేసిన డ్రాగన్

పారిస్ ఒలింపిక్స్‌లో తొలి బంగారు పతకం చైనా ఖాతాలోకి చేరింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో చైనా 16-12తో దక్షిణ కొరియాను ఓడించింది. హువాంగ్ యుటింగ్, షెంగ్ లిహావో ఈ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. యుటింగ్‌కు 19 ఏళ్లు కాగా షెంగ్‌కు 17 ఏళ్లు మాత్రమే. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనూ చైనా జోడీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో ఈ జంట ప్రపంచ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన కెయుమ్ జిహియోన్, హజున్ పార్క్ రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒలింపిక్స్‌లో హువాంగ్ యుటింగ్‌కు ఇది రెండో పతకం. 16 సంవత్సరాల వయస్సులో, అతను పారిస్ ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. 17 సంవత్సరాల వయస్సులో, షెంగ్ లిహావో దాదాపు అన్ని ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించాడు. దీంతోపాటు గతేడాది ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలు సాధించాడు. కజకిస్థాన్ జోడీ అలెగ్జాండ్రా లే, ఇస్లాం సత్పయేవ్ కాంస్య పతకాన్ని క్రమంగా చేసుకున్నారు. కాంస్య పతక పోరులో ఈ జోడీ జర్మనీ సవాల్‌ను ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌కు అలెగ్జాండ్రా లే మరియు ఇస్లాం సత్పాయెవ్ 630.8 స్కోరుతో

అర్హత సాధించారు. కాంస్య పతక పోరు ఏకపక్షంగా సాగింది. జర్మనీ జోడీ అన్నా జాన్సెన్ మరియు మాక్సిమిలియన్ ఉల్బ్రిచ్ట్ 17-5తో ఓడిపోయారు. ఈ విధంగా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మూడు పతకాలు ఆసియా దేశానికి చేరుకున్నాయి.

విశ్వజి

ఖరీదైన షాంపూ, ఆయిల్స్ అవసరం లేదు..

ఇదొక్కటి చేస్తే జుట్టు అరికాళ్ల వరకు పెరుగుతుంది!

ప్రస్తుత కాలంలో అన్ని వయసుల వ్యక్తులకు ఉన్న అతిపెద్ద, అతి ముఖ్యమైన సమస్య ఏదైనా ఉందంటే అది జుట్టు ఊడిపోవడం, బట్టతల రావడం. జుట్టు సమస్యల కారణంగా చాలా మంది మానసికంగా కూడా తీవ్రంగా కుంగిపోతుంటారు. అలాంటి వ్యక్తులు తమ జుట్టు ఆరోగ్యంగా ఉండేందుకు, కుదుళ్ళు బలంగా ఉండేందుకు సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో భాగంగానే జుట్టును బలంగా మార్చుకునేందుకు చాలా మంది ఖరీదైన ఆయిల్స్, షాంపూలు, కండిషనర్లు వినియోగిస్తుంటారు. అయితే వీటితో పాటు జుట్టు బలంగా, మందంగా పెరిగేందుకు మసాజ్ చేయడం కూడా చాలా ముఖ్యమట. మసాజ్ చేయడం వలన జుట్టుకు అనేక విధాల ఉపయోగాలు ఉంటాయని చెబుతుంటారు. ఆ ఉపయోగాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. కుదుళ్ళు బలంగా మారుతాయి తలకు మసాజ్ చేయడం ద్వారా చాలా బెనిఫిట్ ఉంటుంది. అందులో ఒకటి కుదుళ్ళు బలంగా మారడం. అలాగే తల చర్మం మీద ఉన్న డెడ్ స్కిన్ సెల్స్ తొలగిపోతాయి. తద్వారా, జుట్టు పెరుగుదలకు అద్దగించిన నూనెలు చర్మం లోపలికి చేరే అవకాశం ఉంటుంది. దీంతో కుదుళ్ళు బలంగా మారి, జుట్టు ధృడంగా తయారవుతుంది. "ప్రపంచంలోనే నెం.2 బెస్ట్ స్వీట్ ఇదే..ఇంట్లోనే ఈజీగా ఇలా చేసుకోండి" స్ట్రెస్ తగ్గించడం కొబ్బరినూనె లేదా ఇతర నూనెలతో తల మసాజ్ చేయడం వల్ల స్ట్రెస్ తగ్గిపోతుంది. ఇది, జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, హెయిర్ ఫాల్‌ను తగ్గించి, మానసిక శాంతిని కలిగిస్తుంది. దీంతో ఎలాంటి పనులనైనా ప్రశాంతంగా చేసుకోవచ్చు. అలాగే ఆరోగ్యకరమైన జుట్టు మీ సొంతం అవుతుంది. "బర్డ్ ఫ్లూ రాకుండా.. ఈ పద్ధతిలో చికెన్ పచ్చడి చేసుకుంటే నెలరోజులు తినొచ్చు టేస్ట్ అద్భుతంగా ఉంటుంది" పొడవాటి జుట్టు పెరుగుదల తలపై మసాజ్ చేయడం వల్ల జుట్టు బాగా పెరుగుతుంది. ఎందుకంటే తలపై మసాజ్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ బాగా బలపడతాయి. తద్వారా జుట్టు మందంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. దీంతో పాటు బలంగా తయారవుతుంది. పొడవాటి జుట్టు "అబ్బాయిలు ఎక్కువగా బ్యాంకాక్ అందుకే వెళ్తారట.. కారణం తెలిస్తే మీరు ఇప్పుడే బయల్దేరుతారు!" జుట్టు కుదుళ్లను క్రమంగా మసాజ్ చేస్తే, ఆరోగ్యకరమైన జుట్టును సాధించవచ్చు. అలాగే పొడవాటి జుట్టు మీ సొంతం అవుతుంది. మసాజ్ చేసేటప్పుడు ముఖ్యంగా కొబ్బరినూనె, ఆముదం, జోజోబా లేదా ఆర్గాన్ నూనెలు ఉపయోగించడం ఉత్తమం. ఇవి సహజ ఆయిల్స్ కావడంతో, జుట్టుకు విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్ అందించి మంచి హైడ్రేషన్ అందిస్తాయి. కొబ్బరినూనె: ఇందులో ఉన్న కొవ్వు యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు మంచి హైడ్రేషన్ అందించి, స్ప్లిట్ ఎండ్ సమస్యను నివారిస్తుంది. ఆముదం నూనె: రైసినోలిక్ యాసిడ్ వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు పెరుగుదల కోసం అనుకూలంగా ఉంటుంది. జోజోబా ఆయిల్: ఇది తలలో మాయిశ్చర్‌ను సమతుల్యం చేస్తుంది. చుండ్రు నివారణకు సహాయపడుతుంది. ఆర్గాన్ ఆయిల్: ఇందులో ఉండే విటమిన్ %ఇ%, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు సహజ మెరుపును కలిగిస్తాయి. మసాజ్ ఎలా చేయాలి? మసాజ్ సరిగ్గా చేయాలంటే, ముందుగా నూనెను గోరువెచ్చగా వేడి చేయాలి. తర్వాత, రెండు అరచేతుల్లో నూనె తీసుకుని, మృదువుగా కుదుళ్లను మసాజ్ చేయాలి. అధిక ఒత్తిడి చేయకుండా, నెమ్మదిగా, చేతి వేళ్లతో మసాజ్ చేయాలి. సర్క్యులర్ మోషన్‌లో, స్కాల్ప్‌పై నొక్కుతూ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఈ విధంగా పది నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత, గోరువెచ్చని నీటిలో ముంచిన టవల్‌తో జుట్టును మూసుకొని, 30 నిమిషాలు ఉంచి, తర్వాత తలస్నానం చేయాలి. అంతే మంచి మసాజ్ సిద్ధమైనట్లే.

కుటుంబం కోసం లోడెత్తింది

ఒక మహిళ విమానం నడిపిందంటే అద్భుతం అంటాం. రోదసిలోకి దూసుకెళ్లిందంటే వారెవ్వా అనేస్తాం. అదే మహిళ ఓ భారీ ట్రక్‌ను నడిపిందని తెలిస్తే%ూ% ఆశ్చర్యం మాట అటుంచితే! ఎందుకంత కష్టం వచ్చిందని సానుభూతి ప్రకటిస్తాం!! హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన నీల్‌కమల్ ఠాకూర్ ట్రక్ స్టీరింగ్ పట్టుకున్న తొలి మహిళగా ఆ రాష్ట్రంలో రికార్డు సృష్టించింది. కానీ, టన్నులకొద్దీ లోడ్ ఉన్న ట్రక్ ఆమె ఎందుకు ఎక్కింది? ఎందుకు నడిపింది? అని ఆరా తీస్తే.. మన హృదయం బరువెక్కుతుంది. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోవచ్చన్న ధైర్యమూ కలుగుతుంది. నీల్‌కమల్ ఠాకూర్ గురించి హిమాచల్‌ప్రదేశ్ కొండదారుల్లో ఎవరిని అడిగినా చెప్పేస్తారు. తొమ్మిదేండ్లుగా ఆమె ట్రక్ తిరగని లోయ లేదు, ఎక్కని కొండ లేదు! ఓ సిమెంట్ కంపెనీ నుంచి టన్నుల కొద్దీ లోడ్ వేసుకొని.. అనుకున్న సమయానికి చెప్పిన చోటుకు వెళ్లి అన్‌లోడ్ చేయడంలో ఆమె దిట్ట. నిమిషం ఆలస్యం చేయదు. అర నిమిషం వృథా కానివ్వదు. పగటి పూట ఎంత హుషారుగా లారీ నడుపుతుందో, రాత్రిళ్లూ అంతే జాగ్రత్తగా దూసుకుపోతుంది.

తన ప్రయాణంలో విశేషాలను సోషల్ మీడియాలోనూ పోస్టు చేస్తుంటుంది. రాష్ట్రస్థాయిలో ఎన్నో పురస్కారాలను అందుకుంది కూడా! ఓ పదేండ్ల కిందటి దాకా ప్రశాంతంగా సాగిన ఆమె జీవితాన్ని ఓ దుర్దినం పూర్తిగా మార్చేసింది. తన భర్తను, కొడుకును ఆప్యాయంగా నిమిరే ఆమె చేతుల్లోకి స్టీరింగ్ వచ్చేలా చేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా పిప్లుఘాట్‌లో నీల్‌కమల్ దంపతులు ఉండేవాళ్లు. ఆమె భర్త ట్రక్ డ్రైవర్. బ్యాంకు లోనుతో రెండు ట్రక్‌లు తీసుకున్నాడు. ఒకటి ఆయనే నడిపేవాడు, ఇంకోటి కిరాయికి ఇచ్చేవాడు. భారీ లోడుతో సుదూరాలకు వెళ్లడం ఆయనకు పరిపాటి. పదేండ్ల కిందట.. ఓ రోజు భర్త రాకకోసం ఎదురుచూస్తున్నది నీల్‌కమల్. ఐదేండ్ల కొడుకును ఒళ్లో కూర్చోబెట్టుకొని రాజ్మా, చపాతీ తినిపిస్తూ.. అన్యమనస్కంగానే ఏవో కథలు చెబుతున్నది. ఏ లారీ శబ్దం వచ్చినా ఆశగా దారి వంక చూడటమూ, వచ్చింది ఆయన కాదని తెలిసి నిరాశ చెందటమూ.. ఇలాగే గడిచింది రోజంతా! ఆయన ఇంటికి వస్తానన్న సమయం దాటిపోయింది. ఏ తెల్లవారుజామునో ఇంటి ముందు ఏదో అలికిడి.

వచ్చింది ట్రక్ కాదు.. అంబులెన్స్. అందులోంచి భర్త మృతదేహాన్ని దింపారు. నీల్‌కమల్ కాళ్లకింద భూకంపం వచ్చినట్టయింది. ఆ ఇల్లు శోక సంద్రమైంది. రోజులు భారంగా గడవసాగాయి. ఇంటిపట్టునే ఉంటే బిడ్డ ఆకలి తీరేదెలా? వయసు పైబడిన తన తల్లిని చూసుకునేదెలా? పక్షవాతంతో మంచానపడ్డ తండ్రి పరిస్థితి ఏంటి? ఈ ప్రశ్నలు ఆమెను మరింత కుంగదీశాయి. నీల్‌కమల్‌కు కారు నడపడం వచ్చు. భర్తతో వెళ్లినప్పుడు సరదాగా ట్రక్ స్టీరింగూ పట్టుకునేది. వాటిని కిరాయికి తిప్పుతూ కుటుంబ భారం మోయాలనుకుంది. అలా అనుకుందో లేదో.. బ్యాంకు అధికారులు వచ్చి రెండు ట్రక్‌లనూ సీజ్ చేశారు. వారికి తన పరిస్థితి వివరించి సాయపడాలని కోరింది. బ్యాంకు అధికారులు కనికరించారు. రెండు ట్రక్కులు ఆమెకు అప్పగించారు. ఇద్దరు డ్రైవర్లను నియమించుకొని పనిలో దిగింది నీల్‌కమల్. రెండు రోజులు గడిచాయో లేదో.. ఓ డ్రైవర్ డ్యూటీకి ఎగనామం పెట్టాడు. ఇంకో వారానికి మరో డ్రైవర్ ట్రక్ తాళం చెవులు ఆమెకు అప్పగిస్తూ.. 'ఈ రోజు నాకు వేరే పనుంది' అని వెళ్లిపోయాడు. అత్యవసరంగా సరుకు డెలివరీ ఇవ్వాలి. డ్రైవర్లు అందుబాటులో లేరు. లోడ్ పంపకపోతే మాటొస్తుంది. తన జీవితమే ప్రశ్నార్థకంగా మారుతుంది. గత్యంతరం లేక తానే రంగంలోకి దిగింది. పొద్దు పొడుస్తున్న వేళ.. ఆమెలో ధైర్యం ఉదయించింది. పదిహేనేండ్ల మేనల్లుడిని తోడుగా రమ్మని.. తానే స్టీరింగ్ అందుకుంది. కంపెనీ నుంచి సిమెంట్ లోడ్ తీసుకొని.. 108 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ పట్టణానికి చేర్చింది. 'ఆ రాత్రి ప్రయాణం నాకు ఇప్పటికీ గుర్తు! లారీ నడపడం అప్పటికైతే ఓ మోస్తరుగా వచ్చంతే! కానీ, ఎలాగైనా లోడ్ అప్పగించాలన్న పట్టుదలతో డ్రైవర్‌గా మారాను' అని చెబుతుంది నీల్‌కమల్. అక్కడి రోడ్లు.. మనదగ్గర ఉన్నట్టు సాఫీగా ఉండవు. ఆ దారుల్లో లెక్కలేనన్ని మలుపులు తారసిల్లుతాయి. ఎక్కే కొండలు, దిగే లోయలు.

కాస్త ఏమరుపాటుగా ఉన్నా.. వాహనం బోల్తా కొట్టడం ఖాయం. ఇంత రిస్క్ ఉన్నా.. నీల్‌కమల్ పట్టించుకోలేదు! అన్‌టైమ్ డెలివరీ ఇవ్వడమే తన కర్తవ్యంగా భావించింది. తెల్లారేసరికల్లా సురక్షితంగా లోడ్‌ను చేరవేసింది. అలా మొదటి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసి అందరి ప్రశంసలూ అందుకుంది. ఆ తర్వాత ఇక వెనుదిరిగి చూసుకోలేదు. ఈ లేడీ డ్రైవర్‌ను చూసి మొదట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారు. కొన్నాళ్లకు చప్పట్లు కొట్టి మెచ్చుకోవడం మొదలుపెట్టారు. ఎక్కడికి వెళ్లినా.. ఆమెను గౌరవంగా చూసుకునేవాళ్లు. హిమాచల్‌ప్రదేశ్ ట్రక్ అసోసియేషన్ అయితే.. 'మన ఆడబిడ్డకు కష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే' అంటూ లారీడ్రైవర్లకు హుకుం జారీ చేసింది. 'ట్రక్ నడపడం ఆషామాషీ వ్యవహారం కాదు. అర్ధరాత్రులు ప్రయాణం చేయాల్సి వస్తుంది. పైగా అప్పట్లో రోడ్లు భయంకరంగా ఉండేవి. ఒకసారి ఓ ఎత్తు మలుపు దగ్గర.. బండి పికప్ అందుకోలేదు. ముందుకు కదలకపోగా.. వెనక్కి వెళ్లసాగింది. మా మేనల్లుడు హుటాహుటిన దిగి.. వెనుక టైర్లకు అడ్డంగా రాళ్లు పెట్టడంతో బండి ఆగింది' అని తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకుంది నీల్‌కమల్. ఆ దరిమిలా ఆమె ట్రక్ వెనక్కి మళ్లింది లేదు. స్టీరింగ్ స్ట్రక్ అయిందీ లేదు. ఎగుడుదిగుడు దారుల్లో దూసుకుపోతుందామె. దట్టంగా మంచు కురిసినా.. పక్కాగా సాగిపోయింది. బ్యాంకు రుణం తీర్చేసింది. కుటుంబ బాధ్యతలనూ సమర్థంగా నిర్వర్తిస్తున్నది. కొడుకును చక్కగా చదివిస్తున్నది. తల్లిదండ్రుల ఆలనాపాలనా కూడా చూసుకుంటున్నది. నీల్‌కమల్ చూపిన దారిలో ఇప్పుడు మరెందరో నడుస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు డజను మంది ఆడపడుచులు భారీ వాహనాలను నడిపిస్తున్నారు. వాళ్లందరికీ దారి చూపిన ఘనత మాత్రం నీల్‌కమల్‌కే దక్కుతుంది.

డయాబెటిస్ రోగులకు వరం.. రోజూ నాలుగు ఈ ఆకులు తింటే అద్భుత ప్రయోజనం!

భారతీయ వంటకాలలో కరివేపాకుది ఒక ప్రత్యేక స్థానం. దీనిని సువాసన కోసం, రుచి కోసం విరివిగా వాడుతుంటారు. అయితే, కరివేపాకు కేవలం రుచి, సువాసనకే పరిమితం కాదు, ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా, డయాబెటిస్ (మధుమేహం) రోగులకు ఇది ఒక వరమని చెప్పవచ్చు. %ూశ్రీంశీ =ఖుం% ప్రముఖ నటుడుతో క్రికెటర్ భార్య ఎఫైర్.. పెళ్లికి ముందే ప్రెగ్నెంట్ డయాబెటిస్ అంటే ఏమిటి? డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. మన శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో లోపం ఏర్పడినప్పుడు ఇది వస్తుంది. మనం తిన్న ఆహారంలోని గ్లూకోజ్ ను శక్తిగా మార్చడానికి ఇన్సులిన్ అనే హార్మోన్ అవసరం. డయాబెటిస్ ఉన్నవారిలో, శరీరం తగినంత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేయకపోవడం లేదా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించుకోలేకపోవడం జరుగుతుంది. దీనివల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోతాయి. కరివేపాకు ఎలా సహాయపడుతుంది? కరివేపాకులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీనిలో ఉండే కొన్ని ప్రత్యేక గుణాలు డయాబెటిస్ రోగులకు

ఎంతో మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: కరివేపాకులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. అంతేకాకుండా, కరివేపాకు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది: శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెన్స్' అంటారు. కరివేపాకు ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్ ను తగ్గించి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. %ూశీఞవతీవస దీఎ% యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. డయాబెటిస్ రోగులలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి కరివేపాకు వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డయాబెటిస్ తరచుగా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కరివేపాకు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది: కరివేపాకు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, డయాబెటిస్ రోగులకు ఇది చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: కరివేపాకులోని ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది, ఇది డయాబెటిస్ నిర్వహణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

మార్కెట్

ఐఐటీ హైదరాబాద్‌తో కోలిండియా జట్టు

హైదరాబాద్ : పర్యావరణహిత, ఉద్గార రహిత బొగ్గు, ఇంధనాలపై పరిశోధనలకోసం ఐఐటీ హైదరాబాద్‌తో కోల్ ఇండియా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రూ.98 కోట్ల గ్రాంట్‌తో సెంటర్ ఆఫ్ క్లీన్ కోల్ ఎనర్జీ అండ్ నెట్ జీరో(క్లీన్జ్) సంస్థను ఐఐటీహెచ్‌లో నెలకొల్పేందుకు ఇరు సంస్థలు జట్టుకట్టాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి సమక్షంలో కోలిండియా సీఎండీ పీఎం ప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర బీఎస్ మూర్తిలు పరస్పర ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఖర్చు తగ్గాలి: సింగరేణి సీఎండీ.. బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే సంక్షేమం సాధ్యమని, ఉద్యోగుల పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిన అవసరముందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణిభవన్‌లో 38వ స్ట్రక్చర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సింగరేణి బొగ్గు విక్రయ ధరలు కోల్ ఇండియా, విదేశీ బొగ్గు కన్నా అధికంగా ఉన్నాయని, దీంతో ఈ బొగ్గుకు డిమాండ్ క్రమంగా పడిపోతున్నదని, ఇది ఆందోళనకరమన్నారు.

రూపాయి పయనమెటు..

సుంకాల మోతతో కరెన్సీకి మరిన్ని చిల్లులు పడే అవకాశం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న రక్షణాత్మక చర్యలు ఇతర దేశాల పాలిట శాపంగా మారుతున్నాయి. పలు దేశాలపై ప్రతికూల సుంకాలు విధింపుతథ్యమని హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా దేశాలు బెంబేలెత్తుతున్నాయి. ఈ సుంకాల పెంపుతో దేశీయ పెట్రోకెమికల్స్, ఫార్మా ఎగుమతులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నాయి. ఈ దెబ్బకు కరెన్సీ తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనుకావచ్చునని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. టారిఫ్ సెగతో అనూహ్యంగా అమెరికా కరెన్సీ డాలర్ విలువ బలపడుతుండటంతో దీంతో రూపాయి విలువ మరింత దిగజారుతున్నది. గడిచిన నెల రోజుల్లో డాలర్ విలువ 10 శాతం వరకు బలపడటంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురికావాల్సి వస్తున్నదని, ఇది ఏ మాత్రం మంచిదికాదని, ముఖ్యంగా రూపాయి విలువ మరింత దిగజారుతున్నదని వెల్లడించారు. కరెన్సీ పతనమవుతుండటంతో దిగుమతి చేసుకునే వస్తువులకు అధికంగా చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో దేశీయ ఆర్థిక వ్యవస్థకు ఇది పెద్ద దెబ్బలాంటిదని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఇది ఎదురుదెబ్బ. డాలర్ బలపడిన లేదా పతనం చెందిన ఇతర దేశాల కరెన్సీలకు ముచ్చెమటలు తప్పవని హెచ్చరిస్తున్నారు. మెక్సికో, కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాన్ని విధించబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ కంటే భారత్ దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న టారిఫ్ అధికంగా ఉండటంతో ఇటీవల ట్రంప్ హెచ్చరికలు జారీచేశారు. ఒకవేళ సుంకాలను తగ్గించకపోతే మీమీద ప్రతికార సుంకాలను విధించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన భారత్..అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తులపై విధిస్తున్న పన్నును తగ్గించేయోచనలో ఉన్నది. పసిడి ధరలు కూడా.. ట్రంప్ దెబ్బతో అతి విలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. ఇదే క్రమంలో బంగారం, వెండి ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం వెండి రూ.93 వేల నుంచి రూ.97 వేల స్థాయిలో కదలాడుతున్నది. త్వరలో కిలో వెండి ఏకంగా రూ.1.15 లక్షలకు చేరుకునే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నారు. అలాగే రూ.87 వేల స్థాయిలో కదలాడుతున్న బంగారం సమీప భవిష్యత్తులో రూ.90 వేలను తాకే అవకాశాలున్నాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 2,900 డాలర్ల నుంచి 2,940 డాలర్ల స్థాయిలో కదులుతున్నది. ఒకవేళ 3 వేల డాలర్లను దాటితే దేశీయంగా రూ.90 వేల నుంచి లక్షకు చేరుకునే ఆస్కారం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు. సుంకాల విధింపు నిర్ణయంతో ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఇదే సమయంలో బిట్‌కాయిన్ ధర 3 శాతం పడిపోయింది.

సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే ఆ 23 స్థానాల్లో ఎన్నికలు

కాకినాడ,అక్టోబరు 16 (న్యూస్ పల్స్) : ఏపీలో 123 అర్బన్ లోకల్ బాడీస్ ఉండగా ప్రస్తుతం 10 నగర పంచాయతీలు, 77 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లకు మాత్రమే ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ అయింది. సుప్రీంకోర్టులో కేసుల కారణంగా 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 15 మున్సిపాలిటీలు, 4 నగర పంచాయతీలకు ప్రస్తుతం నోటిఫికేషన్ రిలీజ్ కాలేదు. సుప్రీంకోర్టు కేసులు క్లియర్ కాగానే ఆ 23 స్థానాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు ఏపీ ఎలక్షన్ ప్రధాన కమిషనర్. సమీప గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ నడుస్తోంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. విలీన ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ.. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ తుది తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. అన్ని పిటిషన్లపై నవంబర్ 17న సుప్రీంకోర్టులో తుది విచారణ జరగబోతోంది. న్యాయపరమైన వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించలేని పట్టణ స్థానిక సంస్థల జాబితాలో మొత్తం 23 ప్రాంతాలున్నాయి. వీటిలో రాజమండ్రి, కాకినాడ, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి కీలక కార్పొరేషన్లు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు, ఏలూరు జిల్లాలోని ఒక మున్సిపాలిటీలో ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెంతో పాటు.. ఏలూరు జిల్లా చింతలపూడి మున్సిపాలిటీల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడలేదు. భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించారు. తణుకులో వార్డుల డీలిమిటేషన్ కారణంగా ఎన్నికలు ఆగాయి.రాజమండ్రి కార్పొరేషన్‌కు సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. విలీన గ్రామాల ప్రజలు రాజమండ్రి కార్పొరేషన్ ఏకపక్ష నిర్ణయాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పిటిషన్ హైకోర్టులో.. విచారణ దశలో ఉన్న కారణంతో ఎన్నికలు తాత్కాలికంగా నిలిపివేశారు. కుశాలపురం పంచాయతీ విలీనంపై గ్రామస్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. శ్రీకాకుళం కార్పొరేషన్ ఎన్నికలు ఆగాయి. 2005 తర్వాత శ్రీకాకుళం మున్సిపాలిటీలో ఎన్నికలు జరగలేదు. 12ఏళ్లుగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో ఎన్నికలు జరగడం లేదు. ఈసారి కూడా వారికి నిరాశే ఎదురైంది. విలీన గ్రామాలు కేసు, వార్డుల విజభన పెండింగ్ ఉండటంతో.. ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వలేదు.విజయనగరం జిల్లా రాజాం నగర పంచాయతీలో కోర్టు కేసుల కారణంగా 21ఏళ్లు ఎన్నికలు జరగలేదు. ఇటీవలే విలీన గ్రామాల పిటిషనర్లు కేసు విత్ డ్రా చేసుకోవడంతో ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా.. వార్డుల విభజన పూర్తికాకపోవడంతో.. రాజాంలోనూ ఎన్నికల జరపడం లేదు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మున్సిపాలిటీకి చివరగా 2014లో ఎన్నికలు జరిగాయి. వార్డుల విభజన సరిగా లేదని టీడీపీ నేత కోర్టును ఆశ్రయించడంతో.. గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినప్పటికీ కోర్టు వివాదం కారణంగా ఎన్నికలు నిర్వహించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లో ఎన్నికలు ఆగాయి. పల్నాడు జిల్లాలోని నర్సరావుపేట, గుంటూరు జిల్లాలోని పొన్నూరు, బాపట్ల జిల్లాలోని బాపట్ల మున్సిపాలిటీతో పాటు మంగళగిరి కార్పొరేషన్ ఎన్నికలకు బ్రేక్ పడింది. వార్డుల పునర్విభజన, ఓటర్ జాబితా, రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో ఎన్నికలు ఆపారు.కావలి మున్సిపాలిటీ పరిధిలో తమను కలపొద్దు అంటూ కావలి రూరల్ మండలం చౌదరిపాలానికి చెందిన వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. దీంతో గతంలో ఇక్కడ ఎన్నికలు జరగలేదు. అల్లూరు నగర పంచాయతీ, గూడూరు మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల ప్రజలు కోర్టును ఆశ్రయించడంతో రెండుచోట్ల ఎన్నికలు జరగడం లేదు. మార్కాపురం జిల్లా పొదిలి నగర పంచాయతీలోనూ సేమ్ సీన్. విలీన గ్రామాల ప్రజలు కోర్టు మెట్లెక్కడంతో ఎన్నిక ఆగింది. ప్రకాశం జిల్లా కందుకూరు మున్సిపాలిటీలో వార్డుల విభజన ఆలస్యం కావడంతో తొలిదశలో ఎన్నికలు జరపడం లేదు. బి. కొత్తకోట మున్సిపాలిటీపై కోర్ట్ కేసు వెనక్కి తీసుకున్నా.. తుది తీర్పురాకపోవడంతో ఎన్నిక ఆగింది. అన్ని కేసులపై నవంబర్ 17న సుప్రీంకోర్టు విచారణ జరుపుతుండటంతో.. కోర్ట్ కేసు క్లియర్ అయ్యి ఎన్నికలు నిర్వహిస్తారా అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు

జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ.. విజయవాడ మేయర్ స్థానంపై ఉత్కంఠ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ బుధవారం జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేన కండువా కప్పుకున్నారు. రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ మేయర్ రేసులో వంగవీటి రాధాకృష్ణ, తిరుపతి మేయర్ రేసులో ప్రణీత్ ప్రమోద్ జనసేన అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.వంగవీటి మోహనరంగా తనయుడు వంగవీటి రాధాకృష్ణ జనసేనలో చేరుబోతున్నారని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. విజయవాడలో పలుచోట్ల ఫ్లెక్సీలు సైతం కనిపించాయి. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం రాధాకృష్ణ జనసేనలో చేరారు. మొన్నటివరకూ రాధాకృష్ణ సతీమణికి జనసేన నుంచి విజయవాడ మేయర్ గా ఛాన్స్ ఇస్తారని చర్చ జరిగింది. అయితే విజయవాడ మేయర్ పదవి అన్ రిజర్వ్‌డ్‌గా ప్రకటించడంతో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు మొత్తం 123 ఉండగా.. 100 స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. వంగవీటి రాధాకృష్ణ ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన 2004లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 లో ప్రజారాజ్యం పార్టీలో చేరగా, 2009 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయన టీడీపీలో చేరిన ఆయన అదే పార్టీలో కొనసాగారు. అయితే విజయవాడ నగర మేయర్ స్థానం అన్‌రిజర్వ్‌డ్‌గా కేటాయించడం, కూటమి పొత్తుల్లో భాగంగా ఈ మేయర్ పీఠాన్ని జనసేనకు కేటాయిస్తారనే నడిచింది. దాంతో వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారని విజయవాడలో, అటు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్డీయే కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. సీఎం క్యాంప్ ఆఫీసులో సీఎం చంద్రబాబుతో జనసేన పార్టీ అగ్రనేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొని సీట్ల కేటాయింపు, పోటీ చేసే స్థానాలపై సుదీర్ఘంగా చర్చించారు.

బొగ్గు నుంచి బుల్లెట్ వేగం వరకు..

రాష్ట్ర ప్రయోజనాలపై 8 కీలక ప్రతిపాదనలు

కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు కోరిన మంత్రి

హైదరాబాద్, అక్టోబరు 16 : రాష్ట్ర అభివృద్ధి.. రైతుల సంక్షేమం.. పారిశ్రామిక ప్రగతి.. గిరిజన ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు.. విద్య, పరిశోధన రంగాల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ వేదికగా కీలక ప్రయత్నాలు చేశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని శుక్రవారం కలిసి రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది ప్రధాన అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలని, కీలక ప్రాజెక్టులకు వేగం పెంచాలని కోరారు. ముఖ్యంగా కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించడంతోపాటు కోల్ ఇండియా ఎండీతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.యాదాద్రి విద్యుత్ కేంద్రానికి బొగ్గు భరోసాయాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి అవసరమైన బొగ్గును ముఖ్యమంత్రి కోరిన విధంగా మహానది బొగ్గు క్షేత్రాల నుంచి కేటాయించాలని తుమ్మల కోరారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలకమైన ఈ కేంద్రానికి నిరంతరాయంగా బొగ్గు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణికి సత్తుపల్లి బ్లాక్-ఎఎసత్తుపల్లి బ్లాక్-ఎఎ బొగ్గు గనిని సింగరేణి కాలరీస్‌కు కేటాయించాలని ప్రతిపాదించారు. ఇప్పటికే సింగరేణి నిర్వహిస్తున్న గనులకు సమీపంలో ఈ బ్లాక్ ఉండటంతో అందుబాటులోని మౌలిక వసతులను వినియోగించుకోవచ్చని వివరించారు. తద్వారా తవ్వకాలు త్వరగా ప్రారంభించడంతోపాటు అదనపు భూసేకరణ అవసరాన్ని, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించే అవకాశముంటుందని పేర్కొన్నారు.ఆర్‌ఎఫ్‌సీఎల్ సమస్యకు శాశ్వత పరిష్కారంరామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్)లో సాంకేతిక సమస్యలతో ఉత్పత్తి నిలిచిపోతుండటంతో రాష్ట్రంలో యూరియా సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని మంత్రి వివరించారు. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఎదురైన అంతరాయాలు రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల లభ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జె.పి.నడ్డాతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా యూరియా కేటాయింపులు ఉండేలా చూడాలని కోరారు.వర్సిటీకి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఎర్త్ సైన్సెస్, మైనింగ్, జియాలజీ, పర్యావరణ అధ్యయనాల్లో ఉన్నత ప్రమాణాలతో పరిశోధనలు చేపట్టేందుకు ఆధునిక ప్రయోగశాలలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందని తెలిపారు. ఈ నిధులు అందుబాటులోకి వస్తే విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని వివరించారు.కొత్తగూడెంలో విమానాశ్రయానికి అనుమతులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి కోరారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే గిరిజన ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపడటంతోపాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. విమానాశ్రయాల ప్రాధికార సంస్థ పరిశీలించిన స్థలాలపై సాంకేతిక నివేదికను త్వరగా ఖరారు చేసి, పౌర విమానయాన శాఖతో సమన్వయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీలు మారినా రాజకీయ భవితవ్యం..?

విశాఖపట్నం , అక్టోబరు 16 : నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదునల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీలోనే సాగింది. ముఖ్యమంత్రి పదవి నిర్వహించిన తర్వాత ఆయన రాజకీయ జీవితం ఒక్కసారిగా నెమ్మదించింది. పార్టీలు మారినా ఆయనకు ఎలాంటి రాజకీయ టర్నింగ్ పాయింట్ రాలేదు. జై సమైక్య ఆంధ్ర పేరుతో కొత్త పార్టీ పెట్టినా ప్రయోజనం దక్కలేదు. మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా అక్కడ కూడా పెద్దగా గుర్తింపు దక్కలేదు. చివరకు ఆయన కాషాయ కండువా కప్పుకుని బీజేపీలో చేరారు. అయినప్పటికీ ఆయన రాజకీయ భవితవ్యం మాత్రం ఇంకా ఎక్కడా మారలేదు. ఆయనకు అపారమైన రాజకీయ అనుభవంతో పాటు మంచి పాలనాదక్షత ఉంది. బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతగా మంచి పేరుంది. ఎలాంటి వివాదాలు లేని నాయకుడిగా అందరికీ సుపరిచితులు అయ్యారు. అన్ని అర్హతలు ఉన్నా కూడా ఆయనను రాజకీయ సిరి ఇప్పటివరకు పలకరించలేదు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను అధికారికంగా ప్రకటించింది. ఆ జాబితాలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ఎక్కడా కనిపించలేదు. గవర్నర్లుగా ఎంపికైన వారంతా పూర్తిగా బీజేపీకి చెందిన నాయకులు కావడం ఇక్కడ విశేషం. కిరణ్ కుమార్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ నేపథ్యం ఉన్న నేతగా గుర్తింపు పొందారు. కాషాయ పార్టీలో ఆయనను వలస నాయకుడిగా మాత్రమే చూస్తున్నారనే చర్చ జరుగుతోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారికే బీజేపీలో అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందనే వాదన ఉంది. రాజ్ భవన్ పదవులు దక్కాలంటే పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా ఒంటబట్టించుకోవాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. కేంద్ర పెద్దలు గవర్నర్ల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం విధేయత మాత్రమే కాకుండా పార్టీ కోసం చాలాకాలంగా కష్టపడిన వారికే పదవులు దక్కుతున్నాయి. ఈ సమీకరణాల కారణంగానే నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ప్రస్తుతం ఎలాంటి కీలకమైన పదవులు దక్కడం లేదు. ఆయన ఎదురుచూపులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.సరిగ్గా ఈ కారణాల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ ప్రయాణానికి కొంత అడ్డుకట్ట పడుతోంది. ఆయన తండ్రి కాలం నుంచి కుటుంబం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలకే కట్టుబడి ఉంది. అదే నేపథ్యం కారణంగా బీజేపీలోకి వచ్చినా సరే పార్టీలో అంతరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయనకు 2024 ఎన్నికలలో రాజంపేట లోక్ సభ స్థానం కేటాయించారు. అది ఆయనకు అత్యంత సొంత ఇలాకా అయినప్పటికీ విజయం సాధించలేకపోయారు. రాష్ట్రంలో కూటమి గాలి వీచినా ఆయన ఓటమి పాలు కావడం గమనార్హం. దాంతో పార్టీ పెద్దలకు ఆయన మీద ఉన్న నమ్మకం కొద్దిగా సడలిపోయింది. ఎవరికి ఏ పదవి ఇస్తే ఎంత లాభం ఉంటుందో పార్టీ అధిష్టానం బేరీజు వేసుకుంటుంది. కేవలం బీజేపీ మాత్రమే కాదు ఏ రాజకీయ పార్టీ అయినా ఇదే సూత్రం పాటిస్తుంది. కేవలం పదవులు ఇవ్వడం వల్ల వచ్చే మైలేజ్ ఎంత అనే లెక్కలు చాలా ముఖ్యం. ఈ రాజకీయ లెక్కల వల్లే కిరణ్ కుమార్ రెడ్డి ఆశించిన స్థాయి గుర్తింపును పొందలేకపోతున్నారు. భవిష్యత్తులో ఆయన ఈ అడ్డంకులను ఎలా దాటుతారనేది చూడాలి.తొలినాళ్లలో కిరణ్ కుమార్ రెడ్డి రాజ్యసభకు వెళ్లాలని తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. పెద్దల సభ ద్వారా నేరుగా కేంద్ర మంత్రి పదవిని దక్కించుకోవాలని ఆయన ప్లాన్ వేసుకున్నారు. అయితే బీజేపీలోని ప్రస్తుత రాజకీయ సమీకరణల దృష్ట్యా ఆ ప్లాన్ వర్కవుట్ కాలేదు. దాంతో ఆయన తన ఆలోచనలను మార్చుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. తనకున్న సీనియారిటీతో పాటు మాజీ సీఎం హోదాను దృష్టిలో పెట్టుకున్నారు. ఈ పదవుల కంటే గవర్నర్ పదవి అయితే చాలా మెరుగని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. అందుకే ప్రస్తుతం ఆయన చూపు పూర్తిగా రాజ్ భవన్ వైపు మాత్రమే నిలిచింది. ఈ కారణంగానే ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు కొద్దిగా దూరంగా ఉంటూ వస్తున్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర పెద్దలతో నిత్యం టచ్‌లో ఉంటూ లాబీయింగ్ చేస్తున్నారు. అలాగే ఏపీలో కూటమి సారథి చంద్రబాబుతో కూడా మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. అన్ని ప్రయత్నాలు చేస్తున్నా కూడా అనుకున్నది సాధించడంలో వెనుకబడిపోతున్నారు.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి భవిష్యత్తులో రాజ్ భవన్ యోగం దక్కుతుందా లేదా అనేది పూర్తిగా బీజేపీ పెద్దల దయ మీద ఆధారపడి ఉంది. కేంద్ర నాయకత్వం ప్రతి విషయాన్ని చాలా ఆచితూచి అడుగులు వేస్తూ నిర్ణయిస్తుంది. ఈ విషయంలో అధిష్టానం సానుకూల నిర్ణయం తీసుకుంటే ఆయన త్వరలోనే గవర్నర్ కావచ్చు. ఒకవేళ అది కుదరకపోతే మరో విడత వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ శుభదినం ఎప్పుడు వస్తుందో ఎవరికీ స్పష్టత లేదు. అంతవరకు ఆయన కేవలం వేచి చూడటమే ఏకైక మార్గంగా మిగిలిపోయింది. రాజకీయాల్లో ఎవరికైనా సరే సరైన సమయం రావాల్సిందేనని అందరూ అంటుంటారు. కిరణ్ కుమార్ రెడ్డి విషయంలో కూడా అదే సూత్రం వర్తిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నో పదవులు అనుభవించిన ఆయన చివరి దశలో ఎలాంటి పదవి అందుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయ ప్రయాణం ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఈ పరిణామాలు ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

విశాఖ పోర్ట్‌కు అరుదైన ఘనత..

విశాఖపట్నం , అక్టోబరు 16 : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరుకు నిర్వహణలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. 2026?27 ఆర్థిక సంవత్సరంలో కేవలం 196 రోజుల్లోనే 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించింది. అక్టోబర్ 13, 2026 నాటికి మొత్తం 50,007,081 టన్నుల కార్గోను నిర్వహించడం ద్వారా ఈ ఘనతని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత రికార్డుతో పోలిస్తే 17 రోజులు, అంతకుముందు రికార్డుతో పోలిస్తే 28 రోజుల ముందుగానే ఈ ఘనతను సాధించింది. 2025?26 ఆర్థిక సంవత్సరంలో ఇదే మైలురాయిని చేరుకోవడానికి 213 రోజులు, 2024?25లో 224 రోజులు సమయం పట్టిందని పోర్ట్ అధికారులు ప్రకటన జారీ చేశారు.పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగాన్ని చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, ఐఆర్‌టీఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని అపరాంజి కోరాటి అభినందించారు. ఇదే స్ఫూర్తితో సమష్టిగా కృషి చేసి, 2026?27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 100 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహణ లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు.13 అక్టోబర్ 2026: 196 రోజుల్లో 50 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని అధిగమించింది.7 అక్టోబర్ 2026: 180 రోజుల్లో 45 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 సెప్టెంబర్ 2026: 156 రోజుల్లో 40 ఎంఎంటీ కార్గోను నిర్వహించింది.1 సెప్టెంబర్ 2026 ? ఎస్‌పీఎం: బెల్జియం జెండాతో ప్రయాణిస్తున్న నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 339.50 మీటర్ల పొడవు, 60.04 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌక ఎస్‌పీఎం బెర్త్ వద్ద బెర్తింగ్ పొందిన అతిపెద్ద ముడి చమురు రవాణా నౌకగా నిలిచింది15 ఆగస్టు 2026: 137 రోజుల్లో 35 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.11 ఆగస్టు 2026 ? ఈక్యూ-1ఏ నౌక నుంచి 36,800 టన్నుల సున్నపురాయిని బల్క్ రూపంలో అన్‌లోడ్ చేసింది.23 జూలై 2026: 114 రోజుల్లో 30 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.3 జూలై 2026 ? 94 రోజుల్లో 25 ఎంఎంటీ కార్గో నిర్వహణ మైలురాయిని చేరుకుంది.జూన్ 2026 ? ఒక క్యాలెండర్ నెలలో అత్యధికంగా 2,158,712 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసి రికార్డు సృష్టించింది.14 జూన్ 2026: 76 రోజుల్లో 20 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది. 5 జూన్ 2026 ? ఈక్యూ-1:నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 292 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పు కలిగిన ఈ పరిమాణంలోని నౌక ఈక్యూ-1 వద్ద బెర్తింగ్ పొందడం ఇదే తొలిసారి.1 జూన్ 2026 ? ఈక్యూ-1ఏ: 818 నౌక నుంచి 36,010 టన్నుల మాంగనీస్ ఖనిజాన్ని అన్‌లోడ్ చేసింది.మే 2026 ? నెలలో అత్యధికంగా 1,858,169 టన్నుల ముడి చమురును అన్‌లోడ్ చేసింది.11 మే 2026: 41 రోజుల్లో 10 ఎంఎంటీ కార్గో నిర్వహణను సాధించింది.25 ఏప్రిల్ 2026 ? ఈక్యూ-1: నౌకకు బెర్తింగ్ సదుపాయం కల్పించింది. 260 మీటర్ల పొడవు, 43 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌకకు బెర్తింగ్ కల్పించడం ద్వారా మరో కీలక మైలురాయిని నమోదు చేసింది.

స్థానిక పోరులో బలమైన వ్యూహం

ఓటు బదిలీ సాధ్యమేనా?

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ, మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల వేళ అధికార ఎన్డీయే కూటమిలోని ప్రధాన భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, ఆధిపత్య పోరు రచ్చకెక్కుతోంది. క్షేత్రస్థాయిలో తమ గ్రాఫ్ , ఓటు బ్యాంక్ అత్యంత బలంగా ఉందని రెండు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వాలు గట్టిగా నమ్ముతున్నాయి. శాసనసభ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామన్న ధీమాతో జనసేన 40 శాతం స్థానాలను డిమాండ్ చేస్తూంటే.. దశాబ్దాల క్షేత్రస్థాయి కేడర్ బలం తమకే ఉందంటూ టీడీపీ స్థానిక నాయకులు ప్రతిఘటిస్తున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం పార్టీ బలం లేదా అడిగినన్ని సీట్లు కేటాయించడం మాత్రమే ముఖ్యం కాదు. డివిజన్, వార్డు , గ్రామీణ స్థాయిలో కచ్చితంగా గెలిచే ఆధిపత్యం ఉన్న బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారా లేదా అనేదే అసలు సూత్రం. జనసేన కోరినన్ని స్థానాలు కేటాయించినప్పటికీ, విజయం సాకారం కాకపోతే అది అంతిమంగా కూటమి ప్రభుత్వ ప్రతిష్టకే భంగకరమని టీడీపీ అధిష్టానం భావిస్తోంది. అందువల్లే, కేవలం సీట్ల పంపిణీతో సరిపెట్టకుండా జనసేన తరపున నిలబడే అభ్యర్థుల ఎంపిక, వారి జనాదరణ, విజయావకాశాలపై కూడా టీడీపీ లీడర్‌షిప్ సలహాలు, సూచనలు అందిస్తోంది.ఈ వ్యూహాత్మక సమీకరణాల్లో భాగంగానే బెజవాడ రాజకీయంలో కీలక నేత వంగవీటి రాధాకృష్ణ జనసేన తీర్థం పుచ్చుకోవడం వెనుక పెద్ద ప్లాన్ ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి. కృష్ణా, గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో వంగవీటి కుటుంబానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ అనుచరగణం ఉంది వంగవీటి రాధా లాంటి ఇమేజ్ ఉన్న నేత పార్టీలో ఉండటం వల్ల అటు కాపు సామాజిక వర్గంతో పాటు స్థానిక స్థానాల్లో కేడర్‌ను ఏకీకృతం చేయడం సులువవుతుందని భావించారు. కిందిస్థాయిలో పార్టీల మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్య పోరాటాలు, అభ్యర్థుల మార్పిడులు, అధిష్ఠానాల సలహాలు సాధారణ కేడర్‌లో ఒకింత అసంతృప్తిని రాజేస్తున్నాయి. ఏళ్ల తరబడి గ్రామాల్లో, వార్డుల్లో పార్టీ కోసం కష్టపడిన టీడీపీ, జనసేన స్థానిక నాయకులు తమ సీటు పొత్తులో భాగంగా ప్రత్యర్థి పార్టీకి పోతోందని తెలియగానే తీవ్ర విముఖత చూపుతున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ రెండు పార్టీల అనుకూల హ్యాండిల్స్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకుంటుండటం వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది.ఈ పరిణామాలు క్షేత్రస్థాయిలో ఓటు బదిలీ కి పెద్ద అడ్డంకిగా మారతాయా అన్న ఆందోళన కూటమి పెద్దలను వేధిస్తోంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో పొత్తు ధర్మం సాఫీగా పనిచేసినప్పటికీ, స్థానిక ఎన్నికలు సంపూర్ణంగా వ్యక్తిగత ప్రభావాలు, బంధుత్వాలు, ప్రాంతీయ విభేదాలపై ఆధారపడి ఉంటాయి. ఒక వార్డులో టీడీపీ అసమ్మతి వర్గం జనసేన అభ్యర్థికి సహకరించకపోవడం లేదా జనసేన కేడర్ టీడీపీ అభ్యర్థికి ఓటు వేయకపోవడం జరిగితే, అది నేరుగా ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీని స్థానిక స్థాయిలో కోలుకోకుండా దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు ఈ ఓట్ల బదిలీ సవాలుగా మారింది. ఏరికోరి అభ్యర్థులను బరిలోకి దింపినా, అసమ్మతి నాయకులను ప్రాథమిక దశలోనే ప్రసన్నం చేసుకోలేకపోతే క్షేత్రస్థాయిలో కూటమి అభ్యర్థుల గెలుపు గుర్రాలు నీరుగారే అవకాశాలున్నాయి. అందుకే కేవలం సీట్ల సర్దుబాటే కాకుండా, రెండు పార్టీల స్థానిక కమిటీలను సంయుక్తంగా రంగంలోకి దించేలా సమన్వయ కమిటీల ద్వారా చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక ఎన్నికల సమరం కూడా ప్రారంభమైనందున టీడీపీ-జనసేన అగ్రనాయకత్వం ఈ క్షేత్రస్థాయి అసమ్మతిని ఎలా చల్లారుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

ఎల్నినో దెబ్బకు భగ్గుమంటున్న మార్కెట్.. జనం విలవిల!

హైదరాబాద్ అక్టోబరు 16 : బతుకమ్మ, దసరా పండుగల వేళ నిత్యావసరాల ధరలు హడలెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించిన తీవ్ర ఎల్నినో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక జలాశయాలు అడుగంటిపోవడంతో వరి, పప్పుధాన్యాల దిగుబడితో పాటు కూరగాయల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం మార్కెట్లో తీవ్ర కొరతకు దారితీయడంతో సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి. దీనికి తోడు దసరా పండుగ ప్రయాణాల కోసం ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరిట 50 శాతం అదనపు ఛార్జీలు బాదడంతో పేద, మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులై తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.మ్యాప్‌లు చూడండిదిగుబడి తగ్గడంతో వ్యాపారులు అడ్డగోలుగా రేట్లు పెంచేశారు. గత నెలలో హోల్‌సేల్‌లో కిలో రూ.65 ఉన్న హెచ్ఎంటీ జైశ్రీరాం బియ్యం ఏకంగా రూ.95కి చేరగా, రూ.45 ఉన్న సోనామసూరి రూ.70కి ఎగబాకింది. సెప్టెంబరులో కిలో రూ.76 ఉన్న శనగపప్పు ధర రూ.96కు, రూ.96 ఉన్న పెసరపప్పు రూ.110కి పెరిగాయి. గతంలో నెలకు నిత్యావసరాలు, కూరగాయల కోసం రూ.9,500 ఖర్చయితే, ప్రస్తుతం రూ.12 వేలు దాటుతుండటంతో సగం నెలకే పర్సులు ఖాళీ అయి అప్పులు చేయాల్సి వస్తోందని నగరవాసులు వాపోతున్నారు.నిత్యవసరాలతో పాటు ముడిపదార్థాలు, మెమరీ చిప్‌ల ధరలు పెరగడంతో స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఏసీల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. డిజిటల్‌స్టాక్ గణాంకాల ప్రకారం ఆన్‌లైన్ ల్యాప్‌టాప్‌ల సగటు ధరలు 32 శాతం, ఏసీలు 11 శాతం, స్మార్ట్‌ఫోన్ల ధరలు 7 శాతం పెరిగాయి. పండుగకు సొంతూర్లకు వెళ్దామనుకునే ప్రయాణికులపై ఆర్టీసీ స్పెషల్ బస్సుల పేరుతో 50 శాతం అదనపు ఛార్జీల భారం మోపడంతో పండుగ సంతోషం సగమైపోతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాభావం వల్ల కూరగాయల కొనుగోళ్లు తగ్గి వ్యాపారులు కూడా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు.

మనం మేందు జాగ్రత్త పడాలి

క్యాస్టింగ్ కౌచ్‌పై ఆదాశర్మ

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ అంశంపై అదా శర్మ స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఎప్పుడైన క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నారా..? అన్న ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం చెప్పారు. 'నిజం చెప్పాలంటే.. నేను నేల మీదనే కూర్చున్నాను.. సోఫా(కౌచ్)లో కూర్చోవాలని అనుకోలేదు' అన్నారు. 'మనం సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో నటించేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తామో.. ఎవరైనా మనతో తప్పుగా ప్రవర్తించాలని చూస్తే అంతే వేగంగా కనిపెట్టాలి. ఆ సమయంలో మనం ఏం చేయాలనేదానిపైనే దృష్టి పెట్టాలి. పక్కవారి అభిప్రాయాలను తీసుకోకూడదు. ఏ రంగంలోనైనా సపోర్ట్ నెట్‌వర్క్ కలిగి ఉండడం ముఖ్యం. నాకు మద్దతు ఇచ్చేవారు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నందుకు సంతోషిస్తున్నాను' అని వివరించారు. 2008 నుంచి ప్రారంభమైన తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నట్లు అదా వివరించారు. ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ ధైర్యంగా ముందుకు సాగినట్లు చెప్పారు. 'హార్ట్ ఎటాక్'తో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు నటి అదాశర్మ. 'సన్నాఫ్ సత్యమూర్తి', 'గరం', 'క్షణం', 'కల్కి' చిత్రాల్లో నటించారు. గతేడాది విడుదలైన 'కేరళ స్టోరీ' ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. అదా నటించిన 'ది గేమ్ ఆఫ్ గిర్గిత్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్

యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపధ్యంలోనే తన నెక్ట్స్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్ట్స్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ఫ్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.

రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి

ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావాళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్ట్స్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.



నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో మరో మూవీ

ఇటీవలే సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని. ఆగస్టు 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వచ్చిన చిత్రం అంటే సుందరానికి. ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. అయితే రెండోసారి వచ్చిన సరిపోదా శనివారం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇదిలా ఉంటే నాని, వివేక్ ఆత్రేయ ముచ్చటగా మూడో సినిమా చేయబోతున్నారా..? అంటే తాజా అప్‌డేట్ అవుననే చెబుతోంది. ఈ మూవీ సక్సెస్ మీట్‌లో నాని మాట్లాడుతూ.. సినిమాను విజయవంతం చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశాడు. అంతేకాదు తాను వివేక్ ఆత్రేయతో మరో సినిమా కూడా చేయబోతున్నానని ప్రకటించాడు. రాబోయే సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతుందని కూడా చెప్పి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. ఈ కామెంట్స్‌తో నానిని ఇక ఫుల్ లెంగ్త్ కామెడీ రోల్‌లో చూసే యొచ్చని తెగ సంబరాలు చేసుకుంటు న్నారు అభిమానులు, మూవీ లవర్స్. నాని ఇప్పటికే హిట్ 3 సినిమా ప్రకటించాడని తెలిసిందే. హిట్ ఫ్రాంచైజీలో శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 1 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేయబోతుండగా.. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.



ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్

సాయి దుర్గ తేజ్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రోహిత్ కేపీ దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మొదలైంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత కొత్త అప్‌డేట్ అందించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా వస్తోన్న ఈ మూవీలో ఐశ్వర్య లక్ష్మి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఐశ్వర్యలక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వసంత పాత్ర లుక్ షేర్ చేశారు. నిర్మానుష్య ప్రదేశంలో కనిపిస్తున్న ఐశ్వర్య లక్ష్మి లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో సాయి తేజ్ ఒక యోధుడి పాత్రలో నటిస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రస్తుతం ఈమూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది.

చిత్రసీమకు మరో వారసుడు

ఎంట్రీ ఇచ్చిన బాలయ్య తనయుడు మోక్షజ్ఞ

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సమయం వచ్చేసింది. బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం చేశారు. యంగ్ ప్రశాంత్ వర్మ బాలయ్య కుమారుడిని వెండితెరకు పరిచయం చేయనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ పోస్ట్ పెట్టారు. 'సింబా ఈజ్ కమింగ్' అంటూ మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా సినిమాలో ఆయన లుక్‌ను విడుదల చేశారు. దీంతో అభిమానులు విషెస్ చెబుతున్నారు. తొలి సినిమాకు ఆల్ ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.రెండు రోజులుగా ప్రశాంత్ వర్మ వరుస పోస్ట్‌లతో మోక్షజ్ఞ ఎంట్రీ గురించి హింట్ ఇస్తూ వచ్చారు. 'నా యూనివర్స్ నుంచి త్వరలోనే ఓ కొత్త తేజస్సు రానుంది', 'వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే అద్భుత క్షణం' అంటూ వరుస పోస్ట్‌లు పెట్టారు. తాజాగా మోక్షజ్ఞ లుక్‌ను పంచుకొని తన తర్వాత సినిమా హీరో అంటూ బాలయ్య వారసుడిని పరిచయం చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్‌గా రానున్న సినిమాలో మోక్షజ్ఞ అలరించనున్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఏడాదికి ఒక సినిమా కచ్చితంగా విడుదల చేస్తానని ఆయన చెప్పారు. ఇప్పుడు ఈ సినిమా కథ ఏమై ఉంటుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056